విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 02 అక్టోబరు 2024 8 పేజీలు

దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

- రేపటి నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు
- శరవేగంగా ఏర్పాట్లు
- మంత్రుల సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 3వతేదీ నుంచి 12వతేదీ వరకు జరిగే దసరా ఉత్సవాలకు ఇంద్రకీలాద్రి ముస్తాబైంది. ఇంద్రకీలాద్రి పై ఉత్సవాల ఏర్పాట్లను అధికారులు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. అమ్మవారి దర్శనానికి కుమ్మరిపాలెం సెంటర్ వైపు నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కెనాల్ రోడ్డులోని వినాయగుడి నుంచి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల నిర్మాణాన్ని దేవస్థానం అధికారులు పూర్తి చేశారు. దర్శనానికి వచ్చే భక్తులు సుమారు 7లక్షల మంది ఉంటారని దేవస్థానం అధికారులు అంచనా వేస్తున్నారు.

మంత్రుల సమీక్ష : శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం కృష్ణానది తీరాన ఉన్న మోడరన్ గెస్ట్ హౌస్‌లో దసరా ఉత్సవా లకు సంబంధించిన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ

-మిగతా 2లో ...

చెప్పేదొకటి... చేసేదొకటి...

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై నోరుమెదపరెందుకు
- మౌనంను సహించబోం
- విద్యార్థి, యువజన సంఘాలు ఆగ్రహం
- ప్రారంభమైన విశాఖ ఉక్కు పరిరక్షణ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పేదొకటి... అధికారంలోకి రాగానే చేసేదొకటంటూ విద్యార్థి, యువజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంపై నోరుమెదపరెందుకని ప్రశ్నించాయి. పార్టీలు మౌనం వహించ డాన్ని తాము సహించబోమని స్పష్టం చేశాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షలలో భాగంగా

-మిగతా 2లో ...

నూతన మద్యం పాలసీకి సన్నద్ధం

-జిల్లాలో 113 మద్యం దుకాణాలు
-దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం
- 11న తుమ్మలపల్లిలో లాటరీ ద్వారా ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ: ప్రభుత్వ నూతన మద్యం పాలసీ అమలుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా ప్రొహిబిషన్-ఎక్సైజ్‌శాఖ మంగళవారం నుంచి మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించింది. ఎన్టీఆర్‌జిల్లాలో 113 మద్యం దుకాణాలను లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నారు. నూతన మద్యం పాలసీకి సంబంధించిన విధి విధానాల్ని ప్రకటించారు. రెండేళ్ల కాల పరిమితితో మద్యం దుకాణాలకు లైసెన్సులు జారీజేస్తారు. ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తులను స్వీకరిస్తారు. 11వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయిస్తారు. 12 నుంచి మద్యం దుకాణాలు ప్రారంభించుకునేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. లాటరీలో ఎంపికైన

-మిగతా 2 లో ...

వీధివిక్రయదారులను ఆదుకోండి

-మున్సిపల్ కమీషనర్‌కి ఏపీ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ వినతి

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నగరంలో వానలు, వరదలతో నష్టపోయిన ప్రతి వీధి విక్ర యదారుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాల ని ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు విజయవాడ మున్సిపల్ కమీషనర్‌ని ఆయన కార్యాలయంలో కలిసి మంగళవారం నష్టపోయిన వీధివిక్రయదారుల జాబితాని అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64 డివిజన్‌లలో లక్షా యాభైవేల మంది వీధి విక్రయదారులు స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఇటీవల వచ్చిన వానలు,వరదల వల్ల నష్టపోయి అప్పులతో పిల్లలను చదివించుకోలేకపోతున్నారని చెప్పారు.చిరు వ్యాపారస్తులు, చేతి వృత్తిదారులు, వీదుల్లో తోపుడు బళ్లు, సైకిళ్లపై సంచారం చేస్తూ ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేస్తూ పొట్టపోసుకుంటున్న వారు వరదలతో తీవ్రంగా నష్టపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏపీ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్(ఏఐటీయూసీ రాష్ట్ర సమితి) తరుపున వరదలతో నష్టయిన వారిని గుర్తించి సుమారు 2వేల మందితో కూటిన జాబితాని కమీషనర్‌కి అందజేసినట్లు చెప్పారు. ఇంకా సర్వే చేయించటం జరుగుతుందన్నారు. వీధి విక్రయదారుల చట్టం ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మున్సిపల్ అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. టౌన్ వెండింగ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న కమీషనర్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర సమితి నాయకత్వంతో సంయుక్త సమావేశాన్ని

-మిగతా 2 లో ...

నేడు సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన

విజయవంతం చేయండి : ఎంపీ బాలశౌరి.

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్. : ఈనెల 2వ తేదీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నం వస్తున్నారని కావున ప్రజలు వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొని సీఎం పర్యటన విజయవంతం చేయాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 2024 అక్టోబర్ రెండు గాంధీ జయంతికి మచిలీపట్నం వస్తానని గతంలో చెప్పారని, అనివార్య కారణాలవల్ల ఆయన తిరుపతి వెళుతున్న సందర్భంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నం పర్యటనకు వస్తున్నారని ప్రజలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ,జనసేన నాయకులు వంపు గడవల చౌదరి, మాదివాడ రాము పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వండి

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ వర్కర్స్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కార్మికులు వాటర్ వర్క్స్, కరెంటు, డ్రైవర్స్, బోర్ వర్కర్స్, పారిశుద్ధ్య కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించి ఆమోదించిన కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మారుతీ వరప్రసాద్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికుల మస్టర్ సమయములో కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆమోదించి వెలువరించిన మున్సిపల్ కార్మికుల

-మిగతా 2 లో ...

మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా కార్మికుల సంఖ్యను పెంచి నగర పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. అదేవిధంగా కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించా లని అన్నారు. స్థానిక ఏటీ అగ్ర హారం శానిటరీ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పది పంచాయ తీలు విలీనం చేసినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులను పెంచలేదని, పర్మనెంట్ కార్మికులు

-మిగతా 2లో ...

(మొదటి పేజీ తరువాయి)

దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోంమంత్రి వంగలపూడి అనిత దేవాదాయధర్మదాయ శాఖ మంత్రి ఆనం వెంకట రామ్ నారాయణరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో రామారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా ఏర్పాట్లు కనీ విని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశామన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు, మంచినీటి సదుపాయాలు, అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రత్యేకంగా లడ్డూ ప్రసాదం కౌంటర్లు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అలాగే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం నలుమూల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాజకీయ నేతలు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. రూ. 500 రూపాయలు టిక్కెట్ తీసుకున్న వారికి కూడా బంగారు వాకిలి గుండా మాత్రమే దర్శనం చేసుకోవాలని తెలిపారు.

చెప్పేదొకటి... చేసేదొకటి...

గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో మొదటి రోజు దీక్షలను మంగళవారం నిర్వహించారు. నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకురాలు మానస మాట్లాడుతూ 32 మంది విద్యార్థి, యువజనుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రయత్నం చేస్తుంటే రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి మౌనం వహించడం సమంజసం కాదని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి నిమ్మరసం ఇచ్చి మొదటి రోజు దీక్షను విరమింపచేశారు. దీక్షలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకురాలు మానస, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, నగర కార్యదర్శి చల్లా మరియదాసు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, అమర్నాథ్, శివా, డేవిడ్ తదితరులు కూర్చున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, నగర కార్యదర్శి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చిష్టి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, పెన్షనర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు చెవుల పున్నయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాస్, మెడికల్ రిప్రజెంటేటివ్ రాష్ట్ర నాయకులు సలీం తదితరులు దీక్షా శిబిరానికి మద్దతు తెలియజేశారు.

నూతన మద్యం పాలసీకి సన్నద్ధం

దుకాణ దారుల లైసెన్సుల గడువు ఈ ఏడాది అక్టోబర్ 12 నుంచి 2026 సెప్టెంబర్ 30 వరకు (రెండేళ్లపాటు) అమలులో ఉంటుంది. నాలుగు విభాగాలుగా లైసెన్సులు కేటాయించాలని నిర్ధారించారు. 10వేల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ.50 లక్షలు, 10 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.55 లక్షలుగా నిర్ణయించారు. 50,001 నుంచి 5 లక్షల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో లైసెన్స్ ఫీజు రూ. 65 లక్షలు, 5 లక్షలు దాటిన నగరాల్లో గరిష్ట ఫీజు రూ. 85 లక్షలుగా ఖరారు చేశారు. దుకాణాలకు దరఖాస్తు ఫీజును రూ.2లక్షలుగా నిర్ధారించారు. విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, భవానీపురం, మైలవరం, తిరువూరు, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేటలోని ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ కార్యాలయాల్లో దరఖాస్తులను స్వీకరిస్తారు. జిల్లాల్లో ప్రకటించిన మద్యం దుకాణాలతోపాటు కల్లు గీత కార్మికులకు 10 శాతం దుకాణాలు కేటాయిస్తారు. వాటికి చెందిన విధి విధానాలను, ఎంపిక ప్రక్రియ నోటిఫికేషన్‌ను త్వరలో వెల్లడిస్తారు. సెప్టెంబరు 30వ తేదీతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ (ఏపీఎస్‌బీసీఎల్) ప్రభుత్వ దుకాణాల పాలసీ గడువు ముగిసింది. తక్కువ ధరకే మద్యం రావడంతో మందుబాబులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నూతన మద్యం పాలసీ అమలులోకి వచ్చేంత వరకు ప్రభుత్వ విధానమే కొనసాగనుంది.

వీధివిక్రయదారులను ఆదుకోండి

ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీధి విక్రయదారులు నగర సమితి ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, నాయకులు కొట్టు రమణరావు, సీహెచ్‌వీఎల్ మారుతి, యక్కలి కృష్ణ, పిల్లా నాగలేశ్వరి, కే.అనుషరాణి, కె.భీమేశ్వర రావు, ఎస్‌కే.అయూబ్, పిల్లి ఉదయరెడ్డి, బెల్లి దివ్య తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నగరంలో కృష్ణానది, బుడమేరు వరద ముంపును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం అధిక నిధులు మంజూరు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏడు జిల్లాలో వరదలు వస్తే విజయవాడ నగరంలో 32 డివిజన్లు రోజుల తరబడి జలదిగ్బంధంలో ఉన్నాయన్నారు. వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటిం చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లెనిన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోటేశ్వర రావు మాట్లాడుతూ వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సహాయం ఏమాత్రం సరిపోవటం లేదని నష్టపరిహారం పెంచాలని కోరారు. కొన్ని డివిజన్లలో వరద నష్టాన్ని అంచనా వేసి లబ్దదారులను గుర్తించేందుకు చేపట్టిన ఎన్యూమరేషన్ అరకొరగా జరిగిందన్నారు. దీంతో బాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ముంపు ప్రాంత డివిజన్లలో పూర్తి స్థాయిలో ఎన్యూమరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక ప్రాంతాల్లో ఆయా డివిజన్లలో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు లబ్దిదారులను పేర్లు నమోదు చేయాలని సూచించారు. విద్యాధరపురం ప్రాంతంలో 38, 39 డివిజన్ల ప్రజలు తమ పేర్లు నమోదు చేయలేదని రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపితే పోలీసులు లాఠీ చార్జ్ చేయటం దుర్మార్గం అన్నారు. 32వ డివిజన్ జనవతారక నగర్‌లో, 45వ డివిజన్ రోటరీ నగర్, బ్రహ్మయ్య కాలనీలలో ఎన్యూమరేషన్ చేయలేదన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారు కష్టాలు పడుతున్నారని చెప్పారు. ఆటోకార్మికులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ్ని కలిసి కోరిందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మూడే వేల రూపాయలు మరమ్మతులకు సరిపోవటం లేదన్నారు. మరమ్మతులకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కి వీరభద్రరావు కార్యదర్శి వర్గం సభ్యులు తాడి పైడియ్య, బుట్టి రాయప్ప, కేవీ. భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, ఓర్సు భారతి, డి.సీతారామమ్మ, నగర సమితి సభ్యులు పడాల కనకారావు, లంక ప్రసాద్ ,అంబడిపూడి మోహన్, ఆకుల ఏసు, బుర్ర రామకృష్ణ ,చింతాడ పార్వతి, తమ్మిన దుర్గ, నీలాపు భాగ్యలక్ష్మి, అండిమాని నాగమణి ,మురుగేషన్ రాము, కంచర్ల భార్గవ్, లంక గోవిందరాజులు ,లంకె సాయి, శీరం రవి, కార్తీక్, మోహన్, డీబీ.కోటేశ్వరరావు, వస్త్రలత ముఠా నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు కోసం దీక్ష చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : పవన్ కళ్యాణ్ తన దీక్షను తిరుపతి లడ్డు కోసం కాకుండా విశాఖ ఉక్కు కోసం చేస్తే బాగుంటుందని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా సమితిల ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరవ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఆంధ్రుల జన్మ హక్కు అయిన విశాఖ ఉక్కును అమరవీరుల ప్రాణజగంతో సాధించుకున్నామని, కేంద్ర ప్రభుత్వం ఈ ఈ కర్మాగారాన్ని అదాని, అంబానీలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని, పవన్ కళ్యాణ్ తిరుపతి లడ్డు కోసం కాకుండా విశాఖ ఉక్కు కర్మాగారం కోసం దీక్ష చేయాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించకపోగా విశాఖపట్నంలో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్లకు దారాదత్తం చేయడానికి ప్రయత్నం చేస్తుందని, దీనిలో భాగంగా కర్మాగారంలో పనిచేసే నాలుగు వేల మందికి పైగా కార్మికులను విధుల నుంచి తొలగించారన్నారు. దీని కొరకు వామపక్ష విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, యువజన విభాగాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభించామని, విధుల నుండి తొలగించిన కార్మికులను వెంటనే విధులలో చేర్చుకోవాలని, లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా కన్వీనర్ సాదిక్ బాబు, నాయకులు కార్తీక్, నాని, సంతోష్, నాంచారయ్య, రాజకుమార్, ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా అధ్యక్షుడు ప్రేమ్, కార్యదర్శి సమరం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వండి

కనీస వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అమలు జరపాలని జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో వివిధ కేటగిరీలలో పనిచేయుచున్న ఇంజనీరింగ్ పారిశుద్ధ్య కార్మికులు అనేక దశాబ్దాలుగా కనీస వేతనాలు అమలు చేయాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని రాష్ట్రంలోని పాలకులు వివిధ కారణాలు చెప్పుచు కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచుట లో తీవ్ర జాప్యం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇటీవల కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆమోదించి వెలువరించిన హైస్కిల్డ్ కార్మికులకు 26,910 రూపాయలు, నైపుణ్యం కలిగిన కార్మికులు క్లరికల్ సిబ్బందికి నెలకు 24800 రూపాయలు, సెమీ స్కిల్డ్ కార్మికులకు నెలకు 22600 రూపాయలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు స్కిల్డ్ సెమి స్కిల్డ్ వేతనాలను పారిశుద్ధ్య కార్మికుల కనీస వేతనాలను క్రమ పద్ధతిలో సవరించి వెంటనే అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంపెంగుల అబ్రహం రాజు, పచ్చి గొర్ల యేసు, ట్రాక్టర్ డ్రైవర్స్ కంచర్ల కోటేశ్వరరావు, రమణారెడ్డి, లింగాల వెంకటేశ్వర్లు, తిప్పిశెట్టి కోటేశ్వరరావు, వల్లెపు కోటేశ్వరావు, వల్లెపు శ్రీను,బూదాల లక్ష్మయ్య, షేక్ నాగూరు, పి స్వామి, పాలడుగు లక్ష్మణరావు, రమేషు, తాని చింతల దాసు, పందుల అశోక్, షేక్ రఫీ, జ్యోతి, సిహెచ్ వెంకటేశ్వర్లు, అచ్చుకట్ల మార్తమ్మ, బూదాల నాగరాణి, ఖమ్మం పాటి మార్తమ్మ, బొక్కా కొండమ్మ, రమావత్ గురవమ్మ, వేల్పుల కోటేశ్వరమ్మ, పి.శారమ్మ తదితరులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పునీత చిన్న తెరేసమ్మ దేవాలయం ప్రతిష్ఠ

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : సెయింట్ పాల్స్ కథెడ్రల్ విచారణ పరిధిలోని నూతనంగా నిర్మించిన పునీత చిన్న తెరేసమ్మగారి దేవాలయం (చర్చి)ని మంగళవారం సాయంత్రం విజయవాడ కతోలిక పీఠం బిషప్ మోస్ట్. రెవ. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, గుణదలమాత పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. ఫాదర్ యేలేటి విలియం జయరాజు పవిత్ర జలంతో వందలాది మంది క్రైస్తవుల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం చర్చి లోపల అత్యంత సుందరంగా నిర్మించిన పూజాపీఠంపై బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, ఎడ్యుకేషన్ డస్క్ డైరెక్టర్ రెవ. ఫాదర్ కొలకాని మరియన్న, ఫా. పసల తోమస్, ఫా. మైఖేల్ తదితర గురువులు నూతన దేవాలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవ "సమిష్టి దివ్యపూజాబలి" కార్యక్రమాన్ని సమర్పించారు. దివ్యపూజానంతరం పీఠాధిపతులు (బిషప్) జోసఫ్ రాజారావు భక్తులకు సందేశమిస్తూ భక్తులకు జపమాల గొప్ప ఆయుధమని తెలిపారు. కతోలిక క్రైస్తవ సంఘ ప్రతినిధులు, గుమ్మడి విజయకుమార్, గుమ్మడి జీవన్ కుమార్ (అలెక్స్), పల్లి జయరాజు, గుమ్మడి అన్వేషు, బుంగా రాజు, వెలిశెల జోజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలి: కోట మాల్యాద్రి

రిటైర్డ్ అయిన వారి స్థానంలో ఖాళీలు అట్లానే ఉంటున్నాయన్నారు. అలాగే ఆప్కాస్ వర్కర్లు చనిపోవడం, రిటైర్డ్ అయిన వారి స్థానంలో వారి వారసులను విధుల్లోకి తీసుకోవడం లేదని, ఆ ఖాళీలను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న బదిలీ కార్మికులను ఆప్కాస్‌లో పూర్తి వర్కర్లుగా తీసుకోవాలని, కొవిడ్ విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికులను విధుల్లోకి మరల తీసుకోవాలని అన్నారు. అలాగే సమ్మె కాలంలో పనిచేసిన కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని, వరదల కారణంగా విజయవాడలో పనిచేసిన కార్మికులందరికీ అదనపు జీతాలు చెల్లించాలని అన్నారు. సమావేశంలో నాగమ్మ, రాజేష్, సత్యవతి, బసవమ్మ, దాసు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశం పై సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశం పై ఆటోనగర్‌లోని మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జరిగింది. ఇన్‌బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ, చట్టం 2016 ప్రకారం ప్రామాణీకరణ, మార్కింగ్ మరియు నాణ్యత ధృవీకరణ కార్యకలాపాల సామరస్య అభివృద్ధి కోసం స్థాపించబడిన భారతదేశ జాతీయ ప్రామాణిక సంస్థ. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ వినియోగదారుల రక్షణ ఉత్పత్తుల నాణ్యతకు సంబంధించి హక్కుల గురించి ప్రమాణాల క్లబ్ కార్యకలాపాలు, ప్రమాణీకరణ కోసం విద్యా వినియోగ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. "మా షేర్డ్ విజన్ ఫర్ ఎ బెటర్ వరల్డ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ 9: కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిడిఆర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ (సిలిండర్లు, పెయింట్స్) చైర్మన్ బి. సుబ్రహ్మణ్యంరెడ్డి, తిరుపతి కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఓంకార్‌రావ్, చిత్తూరు జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథి వక్తలుగా ఎన్.బి హర్షవర్ధన్ రెడ్డి, ఇంటర్నేషనల్ ఆఫీసర్ తిరుపతి డాక్టర్ వెంకట హర్షవర్ధన్ దోర్నాదుల, మాస్టర్ టీచర్ హైదరాబాద్ ప్రసంగించారు. వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలకు చెందిన 115 మందికి పైగా పాల్గొన్నారు.

క్యూలైన్లలో భక్తుల వద్దకే తాగునీరు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తాగునీరు కోసం 25 ప్రాంతాల్లో పాయింట్లు ఏర్పాటు చేసినప్పటికీ క్యూలైన్లలోని భక్తుల వద్దకే త్రాగునీటి పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగిన వివిధ శాఖాధిపతుల సమావేశంలో కమిషనర్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందిని పెంచి రెండు పాయింట్లు మధ్యలో ఉన్న భక్తులకు త్రాగునీటి లోపం లేకుండా పంపిణీ చేయటంతో పాటు అమ్మవారి భక్తులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. దసరా శరన్నవరాత్రులకు వచ్చే యాత్రికులకు అవసరమయ్యే త్రాగునీటి సౌకర్యాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, క్లాక్ రూమ్స్ ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూడాలని, త్రాగునీరు కోసం 25 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆ పాయింట్లలోనే కాకుండా క్యూలైన్లలో ఉన్న భక్తులకు త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అవసరమైతే సిబ్బందిని పెంచి, క్యూలైన్లలోని ప్రతి ఒక్కరికి త్రాగునీటిని అందించాలని, క్యూలైన్లలోని యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని అధికారులని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ, మరుగుదొడ్ల నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 31 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పారిశుధ్య నిర్వాహణలో పారిశుధ్య కార్మికులను ఎక్కడ పారిశుధ్యలోపం లేకుండా చూడాలని ఆదేశించారు. యాత్రికులకు నగరపాలక సంస్థ రథం సెంటర్, వీఎంసీ ప్రధాన కార్యాలయం, సీతమ్మ వారి పాదాలు, కుమ్మరిపాలెం సెంటర్, పున్నమి ఘాట్, పద్మావతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత క్లాక్ రూమ్స్, చెప్పుల స్టాండ్ల ఏర్పాట్లలో ఏ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.

పోరాటాలతోనే కాదు సాయం చేయడంలో కూడా ఏఐఎస్ఎఫ్ ముందంజ

విశాలాంధ్ర-మచిలీపట్నం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య కృష్ణా జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్ డబ్ల్యు 1 వసతి గృహంలో విద్యార్థులకు ప్యాడ్లు, నోటి పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు ఏఐటీయూసీ మచిలీపట్నం నగర కార్యదర్శి లక్ష్మణరావు , హాస్టల్ వార్డెన్ సంతోష్ కుమార్ చేతులు మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి యం సాయికుమార్, కృష్ణా జిల్లా కన్వీనర్ సాదిక్ బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సూరజ్, యువరాజ్, నాంచారయ్య, వెంకటేష్, నాని , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ చేయూత.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అవురుపూడిలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నాగులపాటి వీరాస్వామి కుటుంబానికి మంగళవారం మొవ్వమండల రెడ్ క్రాస్ సొసైటీ గృహోపకరణాలుఅంద చేయగా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షునిగా ఉన్న తాసిల్దార్ కే మస్తాన్ వ్యక్తిగతంగా5వేల రూపాయలు అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో వంట సామాగ్రి,వస్త్రాలు సామాగ్రి, దుప్పట్లు,టార్పాలియన్, బొక్కెనలు, కాస్మెటిక్స్ తదితరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు డిప్యూటీ తాసిల్దార్ కే శ్రీనివాసరావు, సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోనేరు మంజునాథ్,తెలుగుదేశం పార్టీ మండలకార్యదర్శి వీరంకి తులసీదాస్, వీఆర్వో కే శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు.

మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టులో 8 అంగన్వాడీసహాయకుల పోస్టులకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-కూచిపూడి : ఐ.సి.డి.ఎస్. మొవ్వప్రాజెక్ట్ పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలంలోని 8 అంగన్వాడి కేంద్రాలలోసహాయకుల పోస్టులు భర్తీకి సి.డి.పి.ఓ . డి సుధారాణి మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రభుత్వ నిబంధనల ననుసరించి అర్హులైన అభ్యర్థులు ఈనెల 10వ తారీకు సాయంత్రం లోపుగా మొవ్వ ప్రాజెక్టులో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. మొవ్వ-3 కేంద్రం (ఓసి), మొవ్వ-5(నరసన్నపాలెం) (ఎస్సీ), పెదముత్తేవి-1(ఓసి), కాజ-4 వ కేంద్రం (బిసి-బి), చిట్టూరు-4(మగ్గాల మాలపల్లి)(ఎస్సీ), తాడేపల్లి-1(బిసి-బి), చల్లపల్లి -4(నిమ్మల తోట) (ఓసి), చల్లపల్లి-10 వ కేంద్రం (ఓసి) లకు దరఖాస్తుల కోరుతున్నామని పూర్తివివరాలను ఆయా క్లస్టర్ సూపర్వైజర్ల ద్వారా తెలుసుకోవచ్చునని ఆమె సూచించారు.

వైభవంగా శ్రీ దేవీ నవరాత్రుల ఉత్సవ ఏర్పాట్లు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల నుండి 12.10.2024 12వ తేదీవరకు వైభవముగా జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని కొండలమ్మ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. దూర ప్రాంతముల నుండి విచ్చేయు భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా, త్రాగు నీటికి ప్రత్యేక సదుపాయములు ఏర్పాటు చేసి, అలాగే దేవాలయ పరిసరములు శుభ్రపరచుటకు ప్రత్యేకముగా శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సదుపాయాలను పరిశీలిస్తూ ఈఓ. కొండలరావు సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు. అలాగే ది.03.10.2024 నుండి 12.10.2024 వరకు శ్రీ అమ్మవారికి చేయు అలంకరణల గురించి మరియు నవరాత్రులలో ప్రత్యేకముగా ఏర్పాటు చేయు నివేదనలు, ప్రసాదముల గురించి దేవస్థానం అర్చకులతో చర్చించి పలు సూచనలు చేశారు. పరిశుభ్రత గురించి మరియు ప్రసాదముల నాణ్యత గురించి ప్రత్యేకముగా శ్రద్ధ చూపుచున్నట్లుగా తెలిపారు.

గ్రామ స్వచ్ఛత హై సేవా

విశాలాంధ్ర- గూడూరు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో దేశమంతా అమలు జరుగుతున్న గ్రామ స్వచిత హై సేవా కార్యక్రమం లో భాగంగా గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యా యులు గ్రామ ప్రజలతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత లేకుండా ఉంటే మలేరియా డెంగు టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వస్తాయి అందువలన మనం నివసించే ప్రాంతాలు పరిశుభ్రముగా ఉంచుకోవా లని చెప్పడం జరిగింది. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక రాణిగారితోట 17 డివిజన్‌లోని తారకరామానగర్ డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు హామీ ఇచ్చారని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీలో భాగంగా మంగళవారం తారకరామానగర్‌లో పర్యటించిన ఆయన ప్రజలు డ్రెయినేజీ సమస్యను తన దృష్టికి తీసుకురావ చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వరదలకు ముందు స్థానిక ఎమ్మెల్యే డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలకు వరదలు ఆటంకమయ్యాయని తెలిపారు. ఇటీవల వరదలకు గురైన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. సచివాలయం అడ్మిన్ బాలకృష్ణ, డివిజన్ నాయకులు ముని పోలిపల్లికృష్ణ, కే. వెంకటేశ్వరరావు, రమణయ్య, మాలకొండ, నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీ, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎంపీ బాలసౌరి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం కొత్తమాజేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో షిప్పింగ్ కార్పోరేషన్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీ, ఓపెన్ జిమ్‌ను మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి మంగళవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఎంపీ బాలసౌరి విశేష కృషితో రూ.38లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనం ఏర్పాటైంది. గ్రామానికి వచ్చిన ఎంపీ బాలసౌరికి విద్యార్థులు, గ్రామస్థులు, కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో షిప్పింగ్ కార్పొరేషన్ సంస్థ ఇండిపెండెంట్ డైరెక్టర్ కెవిన్బి. చక్రవర్తి, సీనియర్ మేనేజర్ నీరజ్ బాజ్పాయ్, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ కళ్లేపల్లి లక్ష్మి, కూటమి నేతలు గరికపాటి శివ, చోడగం విమల్ కృష్ణ, గుడివాక శేషుబాబు, నిడమానూరి దిలీప్ కుమార్, కోనేరు బలరాం, మోర్ల శివ, షేక్ నబీఖోరి, బొర్రా అగ్గిరాముడు, కమ్మిలి పెదబాబు, తుమ్మలగుంట గోపాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటుంది

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : స్వార్థ ప్రయోజనాలు కోసం ప్రజల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆడుకొంటుందని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా తప్పు చేసినప్పుడు మాత్రమే ప్రాయశ్చిత్త దీక్షా చేస్తారు.పవన్ తప్పు చేశాడని ముందే తెలుసు కాబట్టి ప్రాయశ్చిత్త దీక్షా చేస్తున్నారన్నారు.హిందులను రెచ్చకొట్టి హిందువులు ముస్లింల మధ్య గొడవ పెడుతున్నదని పవన్ కి తెలుసు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన తరువాత సిట్ లో ఉన్న ఐజీ అదే చెపుతారు, సుప్రీంకోర్టు కనుక సీబీఐ వేస్తామని చెపితే దొంగలు అందరూ దొరుకుతారన్నారు. టీడీపీలో రాజకీయ నాయకులకు చోటు ఉండకూడదన్నారు. సుప్రీంకోర్టు సీబీఐ ఎంక్వైరీ వేస్తుంది.. కోర్ట్ మానిటరింగ్ లో ఉంటుంది అని భావిస్తున్నాం.తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని అందరిని అరెస్ట్ చేయాలని చెపుతుందని అనుకొంటున్నాం అన్నారు.క్వాలిటీ మద్యం 99 రూపాయలకే తీసుకొని వస్తున్నారు..ఆ మద్యం తో పాటు కొంచెము అన్నం పెట్టండి అన్నారు. ఒక ఎమ్మెల్యే అయిన కొలికపూడి మహిళలను పర్సనల్ గా మెస్సేజ్ లు పెట్టి పిలుస్తున్నాడని టీడీపీ మహిళలు చెపుతున్నారు. తక్షణం ఆయను బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు.ముంబై నటి కేసు పెట్టగానే తీసుకొచ్చి అరెస్ట్ చేస్తారా ఇదెక్కడి న్యాయం.. ప్రొసీజర్ ఇదేనా కోర్టులో ప్రవేశ పెట్టాలి. కోర్ట్ ఫాల్స్ కేసు అని పెడితే అప్పుడు అరెస్ట్ చేయాలన్నారు.

పేదల బతుకులలో సంతోషం

విశాలాంధ్ర-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వం పేదల బ్రతుకులలో సంతోషం నింపుతుందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం అవనిగడ్డలోని 1 వ వార్డు సింహాద్రి కాలనీలో మండలి బుద్ధప్రసాద్ ఎన్టీఆర్ భరోసా ఫెంక్షన్ లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి ఫెంక్షన్ సొమ్ము పంపిణీ చేసి మాట్లాడారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు, డయాలసిస్ పేషెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఫెంక్షన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తుందని మండలి చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యలవర్తి ఆది, పంచాయితీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, గాలం శ్రీను, కంచర్ల ఆనంద్, కర్రా సుధాకర్, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Mandapati Brahmam, S/o. Swamulu R/o. D,No.4-177A, Chandrala Village, Mylavaram Mandal, NTR District - 521230. My Spouse is Mandapati Sri Lakshmi (Old name) I Have changed my Spouse Name as Mandapati Bhagya Lakshmi (New Name) W/o. Brahmam. Hereafter my spouse name known as MANDAPATI BHAGYA LAKSHMI

పాసుపోర్టు పోయినది

డోర్.నెం.4-69, ఫ్లాట్ నెం.505, 506, వసుంధర అర్కెడ్స్, గంగానమ్మ గుడి సందు, పంచాయితీ ఆఫీస్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ రూరల్, ఎన్.టి.ఆర్.జిల్లా నివాసి గార్లపాటి బద్రి నారాయణ, తండ్రి: గార్లపాటి ఆంజనేయులు అను నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.B1380656ను ది.20-9-2024న గొల్లపూడి 1 సెంటర్ బస్ స్టాప్ వద్ద బస్సు ఎక్కి పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో సిటీ బస్టాండ్ వద్ద దిగాను. అక్కడ నా పాస్‌పోర్ట్ పోయినది. దొరికిన వారు పై చిరునామాలో లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలియపర్చగలరు.

9849750343

కొలకపూడి ప్రవర్తన మార్చుకో.. రైతు సంఘాల ఆగ్రహం

విశాలాంధ్ర-తిరువూరు: రైతు సంఘం నేత తూము కృష్ణయ్య కొలికపూడి మీ ప్రవర్తన మార్చుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సీపీఐ సుంకర వీరభద్రరావు భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఆలోచిస్తుంటే తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్ని వర్గాల ప్రజలపై తన మాటలతో చేతలతో భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులు చేస్తున్నారని ఈ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు తూము కృష్ణయ్య హెచ్చరించారు. కొలికపూడి శ్రీనివాసరావు తమ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకొని తమ సొంత డబ్బులతో నియోజకవర్గంలో కాలువలు బాగు చేపించానని నా సమావేశానికి ఒక్క రైతు కూడా రాలేదని దేశానికి అన్నం పెట్టే రైతును కుక్కలతో పోల్చి మాట్లాడడం సరైంది కాదని ఆయన తెలిపారు. చిట్యాల గ్రామ సర్పంచి పేకాట ఆడారని నెపంతో ప్రజలందరి ముందు దుర్భాషలాడి. అతని భార్య అవమానంతో ఆత్మహత్య చేసుకుందని ఈ విధమైన పోకడలు మంచివి కావని రైతులను కుక్కలతో పోల్చడం సరైంది కాదని కొలికెపూడి వేధింపులతో చేతలతో బాధింపబడ్డ ప్రతి ఒక్కరికి క్షమాపణ చెప్పాలని తూము కృష్ణయ్య డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్. రైతు సంఘం తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి నృసింహాద్రి వనమాలి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ షటిల్ బ్యాట్మింటన్ టీమ్స్ ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వహణలో భాగంగా నియోజకవర్గ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుల ఎంపికను మంగళవారం మొవ్వ మండలంలం కోసూరు విజయ శ్రీ సన్ ఫ్లవర్ హై స్కూల్ నందు నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగాలలో నిర్వహించిన ఎంపిక క్రీడాకారుల వివరాలను తెలిపారు. క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి విజయశ్రీసన్.ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.జోసఫ్, నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమన్వయకర్తఅప్పికట్ల జవహర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల సమన్వయకర్త కూనపరెడ్డి కృష్ణ మోహన్ చందు లతోపాటు నియోజకవర్గంలోని పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలో చిన్న మోదుగు పల్లి ప్రాథమిక పాఠశాలలో దసరా పర్వదినం సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమె నది. వీటిలో భాగంగా బతుకమ్మ సంబరాలు విద్యార్థుల చేశారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై మల్లేశ్వరరావు ఉపాధ్యాయురాలు ఎం జయశ్రీ అంగన్వాడి టీచర్స్ దేవకరణ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షోభంలోనూ సంక్షేమం : వర్ల కుమార్ రాజా.

విశాలాంధ్ర-కూచిపూడి : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు సంక్షోభాన్ని సైతం పక్కనపెట్టి సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కల తొడుగు తున్నా రని ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో మంగళవారం సచివాలయానికి మంజూరైన 403 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ నిపరిశీలించి కొంతమంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఏనుగు ఝాన్సీ లక్ష్మి, ఎండిఓ జి సుధా ప్రవీణ్, తాసిల్దార్ కే మస్తాన్, పామర్రు నియోజకవర్గ జనసేన సమన్వయకర్తతాడిశెట్టినరేష్, మండల తెలుగుదేశం అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్, గ్రామ జనసేన కన్వీనర్ ఏనుగు వెంకటరత్నం పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమూల మార్పు : గొర్రెపాటి

విశాలాంధ్ర-ఘంటసాల : విద్య ద్వారానే సమూల మార్పు సాధ్యమని గొర్రెపాటి విద్యా ట్రస్టు అధినేత, ఎన్నారై గొర్రెపాటి రంగ నాథ బాబు అన్నారు. ఘంటసాల పెద్దగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ నగర్ కు చెందిన గొరుముచ్చు నాంచారయ్య చారిటబుల్ ట్రస్టు అధినేత గొరుముచ్చు అరుణ్ కుమార్ ఆర్థిక సహకారం రూ.75 వేలతో నిర్మించిన వాటర్ ట్యాంక్, హ్యాండ్ వాష్ బేసిన్, ఇతర మౌలిక వసతులను ఎన్నారై రంగనాథ బాబు, గొర్రెపాటి సురేంద్ర బాబు దంపతులు, ట్రస్టు అధినేత అరుణ్, లలిత దంపతులతో కలసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగనాథ బాబు మాట్లాడుతూ విద్య ద్వారానే నేను పేదరికాన్ని జయించానన్నారు. పాఠశాల నిర్మాణదాత, రంగనాథ బాబును, గొర్రెపాటి విద్యాట్రస్టు ప్రతినిధులు గొర్రెపాటి సురేంద్ర బాబు ఉమాదేవి దంపతులను, పాఠశాల మౌలిక వసతులు కల్పించిన గొరుముచ్చు నాంచారయ్య ట్రస్టు అధినేత గొరుముచ్చు అరుణ్ కుమార్, లలిత దంపతులను కుమార్తె ఆరాధ్యలను సత్కరించారు.

పాత విధానంలో ఇసుక అందజేయాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఇసుక ఆన్లైన్ విధానం భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే విధంగా ఉందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ వాహనాలకు జిపిఎస్ సిస్టం, ఆన్లైన్ బుకింగ్ స్థానికులకు అవడం లేదని. ఇతర ప్రాంతాల వారు ఈ ప్రాంతంలోని ఇసుకను తరలించుకుపోతున్నారని తెలిపారు. ఇసుకను పాత విధానంలో ట్రాక్టర్లకు లోడ్ చేయాలని ఇసుక యార్డ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. నాయకులు అధికారులు ఇసుకను ఆన్లైన్ విధానం తొలగించి పాత పద్ధతిలో ఇసుకను అందజేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని శాసనసభ్యుల కార్యాలయంలోనూ, మండల రెవెన్యూ కార్యాలయంలోనూ వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నీలకంఠ శివప్రసాద్. అధ్యక్ష కార్యదర్శులు అంబోజి శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లి వెండి తాపడానికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో వున్న అంకమ్మ తల్లి వెండి తాపడం కు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ గొల్లపూడి గ్రామం వాస్తవ్య లు ఆలపాటి సాంబశివరావు జయలక్ష్మి దంపతులు శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం తయారు నిమిత్తం 50 వేల రూపాయలు విరాళము గా ఆలయ అధికారులకు మంగళవారం అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

అన్నదానంకు రూ.15,116 విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచి ప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణం మామిళ్లగూడెం వాస్తవ్యులు మద్దుకూరి.శ్వేతా చౌదరి శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు విరాళముగా 15,116 రూపాయలు ఆలయ అధికారులకు మంగళవారం అందజేశారు.వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

బదిలీపై వెళ్తున్న తహశీల్దార్‌కి ఘన సన్మానం

విశాలాంధ్ర-వీరులపాడు:2024 సార్వత్రిక ఎన్నికల బదిలీలో భాగంగా వీరులపాడు మండల తహశీల్దార్ గా రాజ కిషోర్ రాగా ఎన్నికల అనంతరం తమ సొంత జిల్లాలకు అధికారులను వెళ్లవలెనని ప్రభుత్వ ఆదేశాలతో వెస్ట్ గోదావరి జిల్లాకి బదిలీ అయ్యారు. తహశీల్దార్ కె. రాజ కిషోర్ బదిలీ పై వెళు న్న సందర్భంగా మండల రెవిన్యూ సిబ్బంది ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని జల్లి ఏసోబు కమ్యూనిటీ హాలు నందు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి ఆంజనేయులు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, పి పద్మావతి,ఆర్ ఐ బిక్షమయ్య బాబు, తెదేపా సీనియర్ నాయకులు కాపా రాంబాబు, వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, పాత్రికేయులు, గ్రామ రెవిన్యూ అధికారులు తహశీల్దార్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

స్టేట్ బ్యాంకు గార్డ్ నిజాయితీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి స్టేటా బ్యాంకులో గార్డా పనిచేస్తున్న వి. డేవిడ్ తన నిజాయితీని చాటుకున్నాడు. రామానగరంకు చెందిన రాజారావు అనే ఖాతాదారుడు మంగళ వారం బ్యాంకు ఆవరణలో ఉన్న ఏటీఎంకు విత్‌అ చేసేందుకు వచ్చి లావాదేవీలు చేసి ఏటీఎంలో డబ్బులు రావటంలేదనుకుని సరిగా చూసుకోకుండానే వెళ్లిపోయారు. ఏటీఎం మిషన్లో లో ఏడువేల రూపాయలు రాగా, ఇది గమనించిన గార్డ్ డేవిడ్ ఆ మొత్తాన్ని బ్రాంచ్ మేనేజర్ వి. భారతికి అప్పగించారు. సీసీ కెమేరాల ద్వారా ఖాతాదారుడిని గుర్తించి నగదును రాజారావుకు అప్పగించారు. నిజాయితీగా విధినిర్వహణ చేసిన గార్డును బ్రాంచ్ మేనేజర్ భారతి, క్యాష్ ఆఫీసర్ కోటేశ్వరరావులు అభినందించారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : మత్స్యకారుల కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తూ ఉంటానని ఎంపీ బాలశౌరి అన్నారు. మంగళవారం మం డలంలోని గరిశపూడిలో మత్స్య కారులకు ఐసు పెట్టెల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓఎన్జీసీ సంస్థ సాయంతో మత్స్యకారులు చేపలు నిలువ చేసుకునేందుకు ఐసు పెట్టలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఒడుగు తులసిరావు, కార్యదర్శి పినన్నెంటి రత్తయ్య, బిజెపి కన్వీనర్ పడవల కొండ, జనసేన కన్వీనర్ పంచకర్ల సురేష్, నాగిడి చెన్నకేశవరావు, తిరుమల శెట్టి చంద్ర మౌళి, సూరగని బ్రహ్మం, కొప్పర్తి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మంచి ప్రభుత్వం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో మంచి ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలందరికీ మంచి చేయాలనే లక్ష్యంతోనే ఎన్డీఏ కూటమి పాలన సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండలంలోని డోకిపర్రు, పెంజెంద్ర గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఎమ్మెల్యే రాము వినతులు, సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నేడు నిర్వహించిన ప్రజా వేదికలో ఇళ్ల స్థలాలు, పెన్షన్ల సమస్యలపై ప్రజల నుండి అధికంగా వినతులు వచ్చాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా డోకిపర్రు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ప్రజా వేదిక కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, డోకిపర్రు గ్రామ టిడిపి నాయకులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, జోగి వెంకటేశ్వరరావు, పూరెల్ల శ్రీరాములు, చోరగుడి కోటేశ్వరరావు, జుజ్జువరపు మహా లక్ష్మణుడు, ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : నిరుపేదల సంక్షేమానికి పనిచేస్తున్న వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళవారం బాపులపాడు మండలం ఎంజీ.నగర్, తారకరామనగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులైన అవ్వ తాతలకు, వికలాంగులకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి పింఛన్లను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు యార్లగడ్డ తన సొంత నిధులనుండి నగదు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్టా సురేష్, వేగిరెడ్డి పాపారావు, చింతల వెంకట శివ అప్పారావు, ముల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని ఉమప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు అందజేత

విశాలాంధ్ర-పెనుగంచి ప్రోలు : పెనుగంచిప్రోలులో 171వ బూత్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో అవ్వ, తాతలు, దివ్యాంగులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, సచివాలయం ఉద్యోగి చిన్ని కృష్ణ, బూత్ ఇంచార్జ్ మహమ్మద్ ఆజాద్ నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు అందజేశారు.

జనవాణిలో అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-మంగళగిరి: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు తమ సమస్యలు తెలియజేశారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అర్జీలు స్వీకరించారు. ముఖ్య సమ స్యలపై అధికారులతో మాట్లాడారు. కడప జిల్లా నుంచి వచ్చిన ఓ మహిళ కారుణ్య నియామకం విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు తెలిపారు. జయకృష్ణ కడప జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఈ సమస్యపై మానవతా దృక్పథంతో స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షుడు గర్భాన సత్తిబాబు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తెల్లవారుజాము నుంచే నిర్వహించారు. కమిషనర్ అలీం భాష పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు పెన్షన్‌దారుల ఇళ్లకు వెళ్లి నగదును అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు. ఒంటరి మహిళలు పెన్షన్ నగదును అందుకున్నారు. టీడీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించదగిన తత్వవేత్త సచ్చిదానంద మూర్తి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రపంచం గర్వించదగిన తత్వవేత్తగా ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి ఎనలేని ఖ్యాతి గడించారని మాజీ రాజ్యసభ సభ్యులు, విశ్వ హిందీ పరిషత్ నేషనల్ ప్రెసిడెంట్ వై.లక్ష్మీప్రసాద్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్‌టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా సచ్చిదానంద మూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆయనపై ప్రత్యేకంగా రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వై.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ తత్వ శాస్త్రం, వేదాంత శాస్త్రం వేరువేరని చెప్పినది మూర్తి అని తెలియజేసారు. తన 14వ ఏటనే రచనలు రచించిన మేధావని కొనియాడారు. విద్యార్థులందరూ తెలుగు భాషను అమ్మ భాషగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మె ల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లా డుతూ చదువులో ఉన్న మర్మాన్ని గ్రహించారు కాబట్టే కొత్త సచ్చిదానంద మూర్తి గొప్ప తత్వవేత్తగా ఎదిగారని చెప్పారు. సామాన్య వ్యవసాయ కుటుం బంలో జన్మించి స్వయం కృషితో ఉన్నత స్థానాలకు అధిరోహించార న్నారు. ప్రతి విద్యార్థి సచ్చిదానంద మూర్తి ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కళాశాలల అభివృద్ధికి, సర్వమతాల సౌభ్రాతృత్వా నికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ఫిలాసఫీ డిపార్ట్‌మెంట్ మాజీ హెడ్, ప్రొఫెసర్ బి.సాంబశివ ప్రసాద్ మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి తన జీవితమంతా చదవడం, రాయడం, చెప్పడం, అధ్యయనం చేయడంలోనే ఉన్నారని తెలిపారు. ఆయన జీవిత కాలంలో 35కు పైగా పుస్తకాలను రచించారని తెలి పారు. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థు లకు, అధ్యాపకులకు బహుమతులు, ప్రశం సా పత్రాలు అందజేసారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఇండియన్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ మెంబర్స్ ద్వారా సేకరించిన విరాళాలు రూ.52,003లతో 200 దుప్పట్లను విజయవాడలోని వైఎస్సార్ కాలనీ, సింగ్ నగర్ కాలనీ, ప్రకాశ్‌నగర్ కాలనీలలో పంపిణీ చేసినట్లు ఫోరం వ్యవస్థాపకులు జి.శాంత మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి సీఏ నాగార్జున రెడ్డి, గుంటూరు నగరపాలక సంస్థ కార్పొరేటర్ బూసి రాజలత, ప్రదీప్, రామకృష్ణ పాల్గొన్నారు.

సామాజిక పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మంగళవారం 69, 70, 71, 72 సచివాలయాల పరిధిలో సిబ్బందితో కలిసి సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. అవ్వా తాతలతో పాటూ ఒంటరి మహిళలకూ, వికలాంగులకూ బలమైన ఆర్థిక భద్రతను కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతకాయల సాయి, గంధం బాబ్జి, బీజేపీ మహిళ నాయకురాలు జూపూడి భవాని, వడ్డే సుబ్బారావు, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

భాష్యం బ్లూమ్స్‌లో ముందస్తు దసరా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చిన్ననాటి నుండే విద్యార్థుల్లో మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల పట్ల సరైన దృక్పథం ఏర్పడడానికి భాష్యం బ్లూమ్స్ కృషి చేస్తుందని దీనిలో భాగంగానే పండుగల సందర్భంగా ముందస్తుగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని భాష్యం బ్లూమ్స్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి అన్నారు. దసరా ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ మంగళవారం భాష్యం బ్లూమ్స్ ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా నవదుర్గల వేషధారణలో విద్యార్థులు కనువిందు చేశారు. ఈ విజయదశమి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ చిన్నారులు భక్తిశ్రద్ధలతో నవదుర్గలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వినికిడి పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఎన్జీఓ కళ్యాణ మండపంలో స్వరూప ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో వినికిడి లోపం ఉన్న పిల్లలకు వినికిడి పరికరాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కె స్టేట్ మోడల్ ఆఫీసర్ డాక్టర్ ఈ. ప్రశాంత్ సోమవారం కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కార్యక్రమం మంగళవారం కూడా ఎన్జీఓ కళ్యాణ మండపం నందు కొనసాగించినట్లు తెలిపారు. 150 వినికిడి పరికరాలకు గాను 70 పరికరాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 80 వినికిడి పరికరాలను త్వరలో పంపిణీ చేస్తామన్నారు. వినికిడి లోపం ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఈ పరికరాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వరూప ట్రస్ట్ ప్రతినిధి శ్రీ సురేష్ పిళ్ళై, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కీర్తి, నవ్య, శిరీష, ఆర్‌బీఎస్‌కె టీం పాల్గొన్నారు.

రాజీవ్ విగ్రహాన్ని పునర్నిర్మించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఎక్కడి నుంచి తొలగించారో అక్కడే పున:నిర్మించాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాలుగా గుంటూరు కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించడం పట్ల మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మంగళవారం నిరసన తెలియజేశారు. పలువురు ఎన్‌ఎస్‌యూఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ ఈ చర్య పట్ల గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు తక్షణమే క్షమాపనలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మదన్, తిరుమలరావు, షారుక్, సలాం, రాజు, ఏసు, రాజు, సుమంత్, ఏసు, బాబు, తాజు నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పీటీఎల్‌పీయూ గుంటూరు జిల్లా చీఫ్ అడ్వైజర్‌గా డాక్టర్ నజీరుద్దీన్



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బ్రాడీపేటలో ఉన్న జీవీఆర్ కోచింగ్ సెంటర్ నందు పీటీఎల్‌పీయూ గుంటూరు జిల్లా బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీటీఎల్‌పీయూ గుంటూరు జిల్లా చీఫ్ అడ్వైజర్‌గా హోప్‌విన్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, జనరల్ అండ్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్ ఎన్నికాబడ్డారు. అలాగే అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం (వినుకొండ),జనరల్ సెక్రటరీగా అశోక్ (గుంటూరు), జిల్లా ట్రెజరర్ జైన్ (ఎన్నారై కాలేజ్), ఉపాధ్యక్షులుగా డేనియల్ (అమరావతి),ఎం.వేణు (ఫిరంగిపురం), ప్రియానంద్ (చిలకలూరిపేట),యూ.నాగ మల్లేశ్వరరావు (పొన్నూరు),జాయింట్ సెక్రటరీలుగా జగదీష్ (గుంటూరు), ఆసిఫ్, అబ్దుల్ (గుంటూరు),జి.శ్రీనివాస్ (సత్తెనపల్లి), జిల్లా చీఫ్ కన్వీనర్‌గా పి.నాగేశ్వరరావు (మేనేజర్,హోప్‌విన్ హాస్పిటల్స్),లీగల్ అడ్వైజర్‌గా చందు (గుంటూరు), మీడియా మేనేజర్‌గా కె.కిరణ్ (తెనాలి), సోషల్ మీడియా మేనేజర్‌గా కళ్యాణ్ (కెఎల్ యూనివర్శిటీ)లను నియమించారు. ఈ కార్యక్రమంలో పీటీఎల్‌పీయూ రాష్ట్ర అధ్యక్షులు కె.బాబ్జి, రాష్ట్ర స్పోక్స్‌పర్సన్ డాక్టర్ షమ సుల్తాన(హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్), ఎల్‌పీయూఎల్‌పీయూ రాష్ట్ర ట్రెజరర్ జి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.లక్ష్మణ్, డికె. ఆంజనేయులు, పి.చంద్ర మోహన్, టీ.వీరయ్య, జీవీర్ కోచింగ్ సెంటర్ సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా: యూనిట్-203 & 204, 2వ అంతస్తు, "ఎ"వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబయి-400015. ఇండియా. బ్రాంచి ఆఫీసు: డోర్ నం.6-10-50, మొదటి అంతస్తు, వార్డు నం.3, బ్లాక్ నం.5, టి.ఎస్.నం.344, 10/3, అరుండెల్‌పేట్, అసెస్మెంట్ నం.4023, కొత్త అసెస్మెంట్ నం.9829, అరుండెల్‌పేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002.

ప్రైవేట్ ట్రీట్ క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూర్డ్ డెట్స్‌ను రికవరీచేయుట కొరకు, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") క్రింద అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకున్న దానిననుసరించి మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుట ప్రైవేట్ ట్రీటీ రూపేనా స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు, సార్ఫసీ యాక్ట్ 2002 క్రింద, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా ఏదైతే క్రింది సంతకందారు, తేదిగల డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్నట్లుగా వారి పూర్తి బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

ఆ విధంగా రుణగ్రహీతలు నిర్ణీత సమయంలోగా రుణ మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే రూల్ 8(5)లో పేర్కొన్నట్లుగా అమలుచేసిన విధానాల ద్వారా, సదరు సెక్యూర్డ్ అసెట్‌ను విక్రయించుటకు ముందుకుసాగుతూ మరియు దిగువ పేర్కొన్న స్థిరాస్తిని భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ఇప్పటికే సదరు సెక్యూర్డ్ అసెట్‌ను విక్రయించుటకు వేలంలు నిర్వహించారు, కాని అది విజయవంతం కాలేదు. అట్టి పరిస్థితుల్లో దిగువ పట్టికలోని రిజర్వుధరగా పేర్కొన్న ధర కొరకు సెక్యూర్డ్ అసెట్ కొనుటకు ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి అధీకృత అధికారి ఏదేని ఆఫర్‌ను పొందలేదు. అయితే, ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, పై సదరు రుణ ఖాతాలో పూర్తి బాకియిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పదిహేను (15) రోజుల్లోగా చెల్లించనట్లైతే, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే సార్ఫసీ యాక్ట్ యొక్క నియమాలలో బకాయిల రికవరీ కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరున తాకట్టుపెట్టిన దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను ప్రైవేట్ ట్రీటీ ద్వారా "ఎక్కడ ఉన్నది అది, అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన **17 అక్టోబర్ 2024**న విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం. & బ్రాంచి	రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు,చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు & డిమాండ్ నోటీసు తేది	రిజర్వుధర,	ధరావత్తు	స్థిరాస్తి వివరణ
1	HL000000 0007043	శ్యామల జ్యోతి రాయల (రుణగ్రహీత), రాయల మోహన్ కృష్ణ (సహ-రుణగ్రహీత), హాస్య పురన్ శీలం (సహ-రుణగ్రహీత)	Rs.2563339/- as on 31-Mar-2021 ---------------- Date: 16-Apr-2021	రూ. 26,00,000/- (రూపాయలు ఇరువై ఆరు లక్షలు మాత్రమే)	రూ. 2,60,000/- (రూపాయలు రెండు లక్షల అరవై వేలు మాత్రమే)	ఫ్లాట్ నం.302, రెండవ అంతస్తు, లక్ష్మినివాసం, డోర్ నం.296(బి), 303, 304, 305, 306 & 309 వద్దగలది, ఎల్.పి.నం.50/1989, ప్లాట్ నం.620, డోర్ నం.131-302, శ్రీ మల్లికార్జునపురం కాలనీ, ఇన్నర్ రింగ్ రోడ్, రెడ్డియపాలెం, గుంటూరు, వార్ కాన్వెన్షన్ దగ్గర, గుంటూరు, ఆం.ప్ర.-522002

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై పై పేర్కొన్న రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తి అమ్మకం కొరకు నియమాలు & షరతులు దిగువ విధంగా:

1. ఖచ్చితంగా అమ్మకం అనునది, సార్ఫసీ యాక్ట్/ రూల్స్ యొక్క నియమాలతో అనుసరించి నిర్వహించబడుతుంది. ప్రైవేట్ ట్రీటీ క్రింద అమ్మకం "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన ఉంటుంది.
2. కొనుగోలుదారు ఆస్తి కొనుగోలు కొరకు ఆఫర్‌ను విహెచ్‌ఎఫ్‌సిఎల్ వారి ఆమోదంతో అమ్మక ఆమోదం యొక్క స్వీకరణ మరుసటి రోజున ధరావత్తును డిపాజిట్‌చేయవలసిందిగా మరియు మిగతా మొత్తాలను ఆ తరువాత 15 రోజుల్లోగా డిపాజిట్‌చేయవలసి ఉంటుంది.
3. కొనుగోలుదారు దరఖాస్తుతోపాటు ఆఫర్‌చేసిన మొత్తాలలో 10%ను డిపాజిట్‌చేయవలెను ఏదైతే పై క్లాజ్ (2) ప్రకారం ధరావత్తు డిపాజిట్‌కు సర్దుబాటు అవుతుంది.
4. పై క్లాజ్ (2) క్రింద కోరిన మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినచో, దరఖాస్తుతోపాటు సదరు మొత్తంలో 10%తోసహా అప్పటికే చెల్లించిన మొత్తాలు జప్తుచేయబడుతాయి.
5. విహెచ్‌ఎఫ్‌సిఎల్‌చేత కొనుగోలు ఆఫర్ ఆమోదించబడని పక్షంలో, దరఖాస్తుతోపాటు చెల్లించిన 10% మొత్తాలును వడ్డీలేకుండా తిరిగి ఇచ్చివేయబడుతుంది.
6. విహెచ్‌ఎఫ్‌ఎల్‌కు తెలిసిన లేదా తెలియని అన్ని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలతో ఆస్తి విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ అనువారు ఏదేని థర్డ్-పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిల కొరకు ఏదేని విధంగా బాధ్యులుకారు.
7. అతని సంతృప్తిమేరకు ఆస్తికి సంబంధించిన అన్ని అంశాలుపై డెలిగేన్స్ కారణం కొనుగోలుదారు నిర్వహించవలెను (ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం క్రింద). ఆ తరువాత ఈ విషయంలో అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ పై ఏదేని క్లెయిం అనుమతించబడదు.
8. విహెచ్‌ఎఫ్‌సిఎల్ ఏ కారణం చూపకుండానే ఏదేని కొనుగోలు ఆఫర్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలు కలిగియుంటుంది.
9. ఒకదానికి మించిన ఆఫర్ విషయంలో, విహెచ్‌ఎఫ్‌సిఎల్ గరిష్ట ఆఫర్‌ను ఆమోదిస్తుంది, ఒకవేళ గరిష్ట బిడ్డరుదారు మిగతా మొత్తాలను డిపాజిట్ చేయుటలో విఫలంచెందినచో, అప్పుడు రెండవ గరిష్ట ఆఫర్‌ను విహెచ్‌ఎఫ్‌సిఎల్ కోరుతుంది & ఆమోదిస్తుంది.
10. ఆసక్తిగల కొనుగోలుదారు సంప్రదించండి: అధీకృత అధికారి, శ్రీమతి వేమూరి చంద్ర మౌళేశ్వర శర్మ, మొబైల్ నం. 9396346118ను సోమవారం నుండి శనివారం వరకు పనివేళల్లో (ఉ॥ 10గం.ల నుండి సా॥ 6గం.లు వరకు) సంప్రదించవచ్చును.
11. కొనుగోలుదారు ఏదేని సంస్థకు వర్తించబడు టిడిఎస్, స్టాంప్ డ్యూటీ/ అదనపు స్టాంప్ డ్యూటీ/ ట్రాన్స్‌ఫర్ చార్జీలు, మొ॥ మరియు అన్ని చట్టబద్ధ/ చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ చార్జీలు, ఫీజులు, మొ॥ భరించవలసి ఉంటుంది.
12. ఆఫర్ స్వీకరణ చివరి తేది **16 అక్టోబర్ 2024న సా॥ 05:00గం.లు,** ఆఫర్లను బ్రాంచి ఆఫీసు వద్ద దాఖలుచేయవచ్చును.

తేది: 02.10.2024
ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

కార్మికుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మాచర్ల : విధినిర్వహణలో గాయ పడిన కార్మికుడు బత్తుల కోటేశ్వరరా వుకు పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య మంగళవారం ఆర్థిక సాయం చేశారు. గాజుల చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్మికుడు యూనియన్ సభ్యత్వాన్ని పొందాలని, వారికే ప్రభుత్వ పథకాలతో పాటు యూని యన్ అందించే ప్రత్యేక రాయితీలు వర్తిస్తాయన్నారు. ఈ క్రమంలోనే కోటేశ్వరరావుకు రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బత్తిన శ్రీను, షేక్ మౌలాలి, బత్తుల వెంకటస్వామి, బత్తిన వెంకటేశ్వర్లు, షేక్ జబ్బార్, తిమ్మరాజు, ఉప్పు తోళ్ళ అంజి, ఉప్పాల మట్టయ్య, బత్తుల మల్లికార్జున రావు, రమణయ్య, నాగ బొజ్జ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సర్పంచ్

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : వినుకొండ మండలంలోని నడిగడ్డ గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవ 2024 పక్షోత్సవాలలో భాగంగా మంగళ వారం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ దేవర సంతోషం మొక్క నాటడం, సచివాలయం పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి ఉద్ది శు భ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రావణి బాయ్, పార్వతి బాయ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం మహిళా పోలీస్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపారాధన కార్యక్రమం

విశాలాంధ్ర-దుర్గి : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దుర్గి శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయం వద్ద పార్టీ శ్రేణులు తిరుమల లడ్డు ప్రసాదం ప్రాయశ్చిత దీక్షలో భాగంగా దీపారాధన కార్యక్రమాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమ్ నమో నారాయణాయ అంటూ నినాదాలు చేశారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టే దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రుద్రాల రవి, వెలిదండి శ్రీనివాసరావు, కటకం రామారావు, సూరే కృష్ణ, భావన్నారాయణ, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : తిమ్మాయపాలెం పంచాయతీలో స్వచ్ఛతా హి సేవ 2024 పక్షోత్సవాల భాగంగా పరిశుభ్రత పచ్చదనం, ఆరోగ్యం విషయం లపై విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ జహ్రూలా ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత అవసరమని, ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి బీవీకే జిలాని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఆర్సీ ప్రభాకర్‌రావు క్విజ్ వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే భాష తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వార్ల శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాలు ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వేమూరి గోపి శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి నిర్వహించే వివిధ అవతారాలను సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

డస్ట్ బిన్‌గా మారిన మహాత్ముని విగ్రహ ప్రాంతం

విశాలాంధ్ర-వినుకొండ: ఎన్నార్టీ రోడ్డు లోని పెట్రోల్ బంకు వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. తడి కలు అడ్డంపెట్టడం, కర్రలు విగ్రహానికి వెనుక ఆనించి చుట్టూ కొబ్బరి బొండాల వ్యర్థాలను వేసి గాంధీ విగ్రహం దిమ్మె పైన వాటర్ క్యాన్లు పెట్టారు. మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుడికి మనమిచ్చే గౌరవం ఇదేనా అని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము అగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ విగ్రహం చుట్టూ అపరిశుభ్రంగా ఉండటం గమనించి సీపీఐ వినుకొండ పట్టణ సమితి ఆధ్వ ర్యంలో అక్కడికి వెళ్లి చుట్టుపక్కల ఉన్న తడికలు, కర్రలు, చెత్తాచెదారం అంతా ఎత్తి పక్కన పడేసి మహాత్మా గాంధీ విగ్రహాన్ని పాలతో శుభ్రంగా కడిగి పూలమాలను వేసి మహ నుభావా మమ్మల్ని క్షమించమని కోరారు. కొంతమంది పెద్దలు జాతీయ నేతల పేర్లు పెట్టుకొని వారి పేర్లకు కళంకం తెస్తున్నారు. ఈ సందర్భంగా ఉలవలపూడి రాము మాట్లాడుతూ జాతీయ నేతల విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకుంటే వాటి యోగక్షేమాలు కూడా చూడగలము అనుకుంటేనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దయచేసి మున్సిపల్ అధికారులు జాతీయ నేతల విగ్రహాల వద్ద ఎవరన్నా వ్యర్థాలు వేస్తే వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, చీరాల అంజయ్య, కాకర్ల కొండలు, సైదావలి, పొట్లూరు వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, నరసింహా నాయక్, నర్ర వెంకటరత్నం, సుభాని, భద్రయ్య, మహమ్మద్ వలి, రామాంజనేయులు, గద్దం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీంకు గుడ్ షెఫర్డ్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-వినుకొండ: గత నెల 28న చిలకలూరిపేటలో ఏఎంజీ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా బాస్కెట్బాల్ అండ్ 14,17అండ్ 19 సెలెక్షన్స్‌లో గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ఏకంగా ఆరుగురు గుంటూరు జిల్లా టీంకు ఎంపికయ్యారు. అలాగే 30వ తారీకున నరసరావుపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో నిర్వహించిన గుంటూరు జిల్లా బాలికల జట్టు సెలక్షన్స్‌లో పాల్గొని ముగ్గురు విద్యార్థులు గుంటూరు జిల్లా టీంకి ఎంపికయ్యారు.అలాగే ఈనెల27న వాసవి క్లబ్ నరసరావు పేట వారు పల్నాడు జిల్లా స్థాయిలో బాస్కెట్బాల్ పోటీలు నిర్వహించారు. అందులో పాల్గొని ద్వితీయ బహుమతిని సాధించారు. స్కూల్ ప్రిన్సిపాల్ జి.లక్ష్మీ సునీత అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వినుకొండలో సుమారు 7 లక్షల రూపాయలతో ఉన్నత ప్రమాణాలతో బాస్కెట్బాల్ కోర్టును పాఠశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. చదువులతో మానసికంగా కృంగిపోతున్న విద్యార్థులకు క్రీడల ద్వారా ఉల్లాసం, ఉత్సాహం పెంపొందుతాయన్నారు. మా యాజమాన్యం చదువులతో పాటుగా సమానంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. స్కూల్ డైరెక్టర్స్ డాక్టర్ ఇన్న రెడ్డి, శ్రీమతి మంజుల, కిరణ్ కుమార్ రెడ్డి, అమెరికాలో ఉన్నప్పటికీ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి డి.వెంకట్రావు, ప్రైమరీ ఇన్చార్జి నాగమల్లేశ్వరి, ప్రమీల, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమెర వీరాస్వామి వర్ధంతి

విశాలాంధ్ర-మాచర్ల : ఉద్యమకారుడు కామ్రేడ్ కొమెర వీరాస్వామి వర్ధంతిని స్థానిక సీపీఐ కార్యాలయంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ముందుగా వీరాస్వామి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ వీరాస్వామి నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ఆయన చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు భావాలతో ఉండేవారన్నారు. ఆయన సీపీఐ ఏరియా, జిల్లా కార్యవర్గ సభ్యులుగానే గాకుండా ఏఐటీయూసీ నియోజకవర్గ సెక్రటరీగా కూడా సేవలందించారన్నారు. ఆయన చేసిన భూ పోరా టాల ఫలితంగానే పట్టణంలోని చెన్నకేశవ కాలనీ, బండ్ల బజార్, పీడబ్ల్యూడీ కాలనీ, పాత రైలు కట్ట, శుద్ధ గుంతల ప్రాంతాలలో సుమారు 300 మందికి ఇళ్ల స్థలాలను ఇప్పించగలిగారన్నారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ కార్యాలయం సొంత భవనాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆయ నకే దక్కిందన్నారు. బత్తిన వెంకటేశ్వర్లు, నర్రా రంగస్వామి, మంజుల లక్ష్మయ్య, కొనపర్తి బ్రహ్మం, గాజుల చెన్నయ్య, షేక్ మౌలాలి, ఎర్ర శ్రీను, బత్తుల వెంకట స్వామి, తిమ్మరాజు, బత్తిన శ్రీను, ఉప్పుతోళ్ల అంజి, షేక్ జబ్బార్, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంపునకు చెకుముకి పోటీలు

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని ఎంఈఓ మద్ద కుంట సాంబశివరావు అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పరీక్షా పోటీలను మంగళవారం నిర్వహించారు. మొదటి స్థానాన్ని శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన జ్యోతిర్మయి, ప్రసన్న, భవ్యశ్రీ సాధించారని జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా కోశాధికారి సంద్రపాటి చలపతిరావు తెలి పారు. కార్యక్రమములో ఎంఈఓ 2 లలిత కుమా రి, మండల వైద్యాధికారి రాధాక్రిష్ణన్, హెచ్ఎం విజయ లక్ష్మీ, బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాప కులు నాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు వసంతరావు, ప్రధాన కార్యదర్శి త్రివి క్రమ్, వేదిక సభ్యులు, శ్రీనివాసరాజు, జ్యోతి శ్రీని వాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కళాశాల విద్యాభివృద్ధి ట్రస్టు అధ్యక్షునిగా తెలనాకుల సత్యనారాయణ

విశాలాంధ్ర-దాచేపల్లి: ప్రభుత్వ జూని యరు కళాశాల మహాత్మాగాంధీ విద్యా భివృద్ధి ట్రస్టు (ఉచిత మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కమిటీ) అధ్యక్షునిగా సీపీఐ సీనియరు నేత తెల నాకుల సత్యనారాయణ ఎంపిక య్యారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ప్రాంగణంలో కమిటీ సభ్యు లు సమావేశమై కొత్తగా ఈ ట్రస్టును ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వారిలో ఉపాధ్యక్షునిగా దేవర శెట్టి రోజా నాగేశ్వరరావు, కార్యదర్శిగా కనమల్లపూడి గాంధీ, సహాయ కార్యదర్శిగా బుర్రి కృష్ణారెడ్డి, కోశాధికారి గా పెరుమాళ్ళ వెంకట శివ న్నారాయణ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు తెలనాకుల మాట్లాడుతూ ఈ కళాశాల విద్యార్థులకు 21 సంవత్సరాల నుంచి ప్రజా సహకారంతో మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం పెడుతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రతి ఏటా కొనసా గిస్తామన్నారు. ఈ ట్రస్టులోకి వంద మంది సభ్యులను చేర్చుకొని తలా రూ.లక్ష చొప్పున వసూలు చేస్తామని పేర్కొన్నారు. రూ. కోటి మూలధనాన్ని బ్యాంకులో జమ చేసి వచ్చే వడ్డీతో ఉచిత భోజన పథకాన్ని నడిపిస్తామని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు పాల్గొన్నారు.

క్లాప్‌మిత్రలకు ఎమ్మెల్యే సన్మానం

విశాలాంధ్ర - కారం పూడి : మండలం లోని పేటసన్నె గండ్ల గ్రామంలో క్లాప్‌మిత్ర లను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం సన్మానించారు. ఆయన మాట్లాడుతు గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే వాటికి కారణం క్లాప్‌మిత్రలు అన్నారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం కారంపూడిలో జిల్లా స్థాయి ఖోఖో బాల బాలికల క్రీడాపోటీలు, ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలను ఆయన ప్రారంభించారు. క్రీడలలో పల్నాడు జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. రెయిన్‌బో పాఠశా లలో విద్యార్థులకు హర్‌ఘర్‌తిరంగా ప్రశంసాపత్రాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్ది శ్రీను, పంగులూరి అంజయ్య, వున్నం లక్ష్మీనారాయణ, చప్పిడిరాము, పంగులూరి పుల్లయ్య, కర్నాసైదారావు, మొదిన్‌సా, బాలునాయక్, బూసా రామాంజనేయులు, కటికల బాలకృష్ణ, మస్తాన్‌జాని పాల్గొన్నారు.

ప్రతిభ పోటీల్లో విద్యార్థుల రాణింపు

విశాలాంధ్ర-రెంట చింతల: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండ ల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో స్థానిక రామకృష్ణ గురు కులం పాఠశాల విద్యా ర్థులు రాణించి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చెకుముకి పోటీల్లో రాణించిన విద్యార్థులు కార్తికేయ, తనూజ, షైనీ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ ఆత్మకూరి నాగేశ్వరరావు మాట్లా డుతూ చెకుముకి లాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతి భను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్ర మంలో సైన్స్ ఉపాధ్యాయులు కుమారి, శాంతిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అంతులేని అవినీతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పాలనను గాలికివదిలి, ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో తీవ్రమైన అవినీతి, దోపి డికి పాల్పడిన మాజీ మంత్రి విడదల రజిని, ఆమె అనుచరులపై సమగ్ర విచారణ నిర్వహించి కఠిన శిక్షలు విధించాలని, బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి రోజు విడదల రజిని బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ చుట్టు క్యూకడుతున్నారని, సోమవారం ఒక్క రోజే మాజీ మంత్రి అనుచరులపై రెండు ఫిర్యాదులు అందా యని, దీన్ని బట్టి ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలో ఎంతటి అవినీతి చోటు చేసుకుందో అర్థమౌతుందన్నారు.

వృద్ధ మహిళలకు చేయూత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వృద్ధులను గౌరవించి, ఆద రించాలని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షు రాలు గట్టు సరోజిని చెప్పారు. వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి వృద్ధ మహిళలు 110 మందికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు వారికి పండ్లు, స్వీట్ ప్యాకెట్లు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సరోజిని మాట్లాడుతూ అసిస్ట్ సంస్థ వృద్ధులు, మహిళల పట్ల చూపుతున్న ఆదరణ ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి రంగారావు, అసోసియేషట్ డైరెక్టర్ జాష్టి కృష్ణ హరీష్, క్లబ్ ఉపాధ్యక్షురాలు జాష్టి ప్రమీల, సభ్యులు తియ్యగూర రమాదేవి, దండా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఇబ్బందులపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : జాతీయ వృద్ధుల ఆరోగ్య సంరక్షణ సందర్భంగా మంగళవారం తాడేపల్లి సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమం జరిగింది. వృద్ధులలో వచ్చే ఆరోగ్య సమస్యలు ఆర్థికంగా వృద్ధాప్యంలో ఎలా జాగ్రత్త పడాలి, మానసిక ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సీహెచ్ఓ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-తాడేపల్లి : జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన విజ్ఞాన వేదిక వారి చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు హర్షిని, అఖిల, మణికంఠ జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి, విజేతలను పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం పుస్తకాలు, ప్రశంసా పత్రాలను బహుమతులుగా ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, అన్వర్, బుజ్జి బాబు, జాకీర్ హుస్సేన్, ఆనంద్, శ్రీనివాస రెడ్డి, నాంచారయ్య, నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించండి

విశాలాంధ్ర-తాడికొండ : గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని టీడీపీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కె.నరహరి ప్రసాదును కోరారు. మంగళవారం కంతేరు విచ్చేసిన ప్రసాదును జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ కార్యదర్శి మేడ రామకృష్ణ, జిల్లా నాయకులు తోకల నాగభూషణం మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఐదు సంవత్సరాలు కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో ఉద్యోగుల భర్తీలో గిరిజన యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని నరహరి ప్రసాద్‌ను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు.

ఎన్‌సీసీకి 27 మంది విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పిఏఎస్ కళాశాల నందు ఎన్‌సీసీకి 27 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. చీరాల ఎన్‌సీసీ బెటాలియన్ కార్యాలయం నుండి నాయిబ్ సుబేదార్ రేఖారామ్, హవల్దార్ సంషేర్ సింగ్ మంగళవారం విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేసినట్లు కళాశాల ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ గుర్రం వీరరాఘవయ్య, యాజమాన్య కమిటీవారు అభినందించారు.

వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో గత విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసి అనంతరం నీట్ పరీక్ష వ్రాసి ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన రుద్రపాటి శ్రీనిధి అనే విద్యార్థినికి మంగళవారం పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి నాయక్ మాట్లాడుతూ తమ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్య చదివిన విద్యార్థినీ శ్రీ నిధి ఎంబిబిఎస్‌లో సీటు సాధించటం అభినందనీయమని, శ్రీ నిధికి పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు ఆర్థిక సహాయం అందజేయడం ప్రశంసనీయమని అన్నారు. అనంతరం వారు వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని శ్రీ నిధికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగుల రక్తదానం అభినందనీయం: డీఆర్‌ఎం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రైల్వేలో పని చేస్తున్న 100 మంది ఉద్యోగులు రక్తదానం చేయడం అభినంద నీయం అని డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా డివిజనల్ రైల్వే కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రజలలో రక్తదానం పట్ల అపోహలను తొలగించి ప్రజలను జాగృతులను చేయటం ద్వారా స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వస్తారన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో, తల సేమియా వ్యాధిగ్రస్తులకు, యాక్సిడెంట్ల సందర్భంగా రక్తం అవసరం అవుతుందని, యువత ముందుకు వచ్చి రక్తం కొరతను తీర్చాలన్నారు. రైల్వే చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ రైల్వే ఉద్యోగస్తులలో అవగాహన పెంచితే భవిష్యత్తులో అనేకమంది స్వచ్ఛంద రక్తదాతలుగా మారుతారన్నారు. జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ మానవత సంస్థ కళాశాలలో రక్తదాన శిబిరాలను నిర్వ హించి రక్తం కొరతను తీర్చడానికి చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని ప్రధాన కళాశాలలో రక్తదాన శిబిరాలను నిర్వహించి జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ పురోగతికి తోడ్పడి, పేద రోగులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ హనూర్, మానవత బ్లడ్ డొనేషన్ కమిటీ చైర్మన్ పి.గురవారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.సుధాకరరావు, మానవత డైరెక్టర్లు నల్లబోతు సాంబశివరావు, డాక్టర్ కల్పన, రమణ, డాక్టర్ సంగమేశ్వరరావులు పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-తెనాలి : నూతన విద్యావిధానానికి అనుగుణంగా బాలబాలికల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలతో పాటు అమరావతి ప్లాట్స్, బాలాజీరావు పేటల్లోని నెహ్రూనికేతన్ శాఖల్లో 'స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్' పేరుతో మంగళవారం ఉదయం ఏక కాలంలో విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి పర్యవేక్షణలో అయిదవ తరగతి వరకు చిన్నారులు గణితం, ఆంగ్లం, సైన్స్, సాంఘికశాస్త్రం ఇత్యాది తమ పాఠ్యాంశాలకు చెందిన నమూనాలను తయారుచేసి అందులోని అంశాలను వారి తల్లిదండ్రులకు వివరించడం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్‌స్కిల్స్‌ను తెలుసుకోవడంతోపాటు బట్టీ విధానానికి స్వస్తి పలికి వివిధ కృత్యాలు, సౌరకుటుంబం, పౌష్టిక ఆహారం, నీటిని పరిరక్షించుకోవడం, అస్థిపంజరం నమూనా, ఉపిరితిత్తుల పనితీరు, ఆటవిక జంతువులు, పెంపుడు జంతువులు, పలు రకాల వృత్తులు, ఆరోగ్యకరమైన ఆహారం, అడవులను కాపాడుకోవడం, పలు రకాల గృహాల నమూనాలను ప్రదర్శించి చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు శాస్త్రీయ, వినూత్న ఆలోచనలతో చేసిన అనేక బోధనోపకరణాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరు పంచాయతీ నుంచి రూ.6 లక్షలు స్వాహా...

కార్యదర్శిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచి

విశాలాంధ్ర-దాచేపల్లి: మండలంలోని కొత్తూరు పంచాయతీ నుంచి రూ.6 లక్షల నగదు గల్లంతైనట్లు ఇన్చార్జి సర్పంచి బాణావతు కోటమ్మ, సెలవులో ఉన్న సర్పంచి బొడ్డు నర్సమ్మ ఆరోపించారు. వారిద్దరూ మంగళవారం పోలీసు స్టేషన్ కు వెళ్లి ఎస్సై శివ నాగరాజు కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారిద్దరూ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బ్యాంకు అకౌంట్‌లో ఉన్న ఈ నగదు మొత్తాన్ని గడిచిన ఆరు నెలల్లో సర్పంచి సంతకాలు లేకుండా, అనుమతి లేకుండా, మాట మాత్రం చెప్పకుండా, ఫోర్జరీ చేసి ఆ నగదు మొత్తాన్ని కార్యదర్శి డ్రా చేసినట్లు ఆరోపించారు. ప్రభుత్వం నుంచి వివిధ ఆర్థిక సంఘాల నుంచి పంచాయతీ కి వచ్చిన ఆ నిధులను కార్యదర్శి డ్రా చేసి తీసుకొని స్వాహా చేశారని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వానికి ఇంటి పన్నులు చెల్లించాలని సర్పంచి నుంచి మరో రూ.2 లక్షల నగదు ను కూడా తీసుకున్నట్లు వాపోయారు. విధులకు కూడా సక్రమంగా రాకపోవటంతో అనుమానం వచ్చి బ్యాంకులో విచారించగా నిధుల గల్లంతు విషయం బయటపడినట్లు పేర్కొన్నారు. కావున ఆ కార్యదర్శిని పిలిపించి విచారించి తమకు న్యాయం చేయాలని వారిద్దరూ కోరారు. దీనిపై ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ ఇద్దరు సర్పంచులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొలుత కార్యదర్శి ని పిలిపించి విచారిస్తా మన్నారు. అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా సదరు కార్యదర్శి వివరణ కోసం చరవాణి ద్వారా విశాలాంధ్ర విలేకరి పలుమార్లు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి: విద్యార్థులకు దసరా సెలవులు ఇవ్వడంతో ప్రభుత్వ జూనియరు కళాశాలలో మంగళవారమే గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో ముగ్గురు మహనీయుల విగ్రహాల ఏర్పాటు నకు దాతలు ముందుకొచ్చారు. వారిలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని నాళం శింగరయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దేవర శెట్టి రోజా నాగేశ్వరరావు, పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆలేటి మల్లికార్జునరావు (పిడుగురాళ్ల) ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, ట్రస్టు చైర్మన్, సీపీఐ నేత తెలనాకుల సత్యనారాయణతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్‌లో సభ్యులుగా చేరి సమాజ సేవలో భాగస్వాములవ్వాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెల్లంకొండ ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ (వినుకొండ), మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకోవడంలో ఎన్ఎస్ఎస్ తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ హరిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.అంజయ్య, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ కెవిఎస్ కోటేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గీతమ్స్‌లో గాంధీ జయంతి

విశాలాంధ్ర-వినుకొండ: నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ హైస్కూల్ నందు ముందస్తు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన శాంతి, అహింస, స్వాతంత్ర్య సాధనలో గాంధీ కృషి గురించి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు. అనంతరం మహాత్మా గాంధీ వేష ధారణలతో విద్యార్థులు అలరించారు. కరస్పాండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడన్నారు. అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటారని వారి గూర్చి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

శతాధిక నాటక కర్త కొడాలి గోపాలరావు శతజయంతి

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు నాటక రంగ చరిత్రలో శతాధిక నాటకకర్తగా పేరు నిలుపుకుని దానికి తగిన విధంగా గ్రామీణ నాటకాలు రాసి ప్రజా చైతన్యం కోసం శ్రమించిన శతాధిక నాటక రచయిత కొడాలి గోపాలరావు చిరస్మరణీయులని వక్తలు స్మృత్యాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తెనాలి ఆధ్వర్యంలో మంగళవారం గాంధీనగర్ ఇస్మఫ్ హాలులో కొడాలి గోపాలరావు శతజయంతి కార్యక్రమం ప్రారంభించారు. సభకు సమాజ సేవకులు సాంస్కృతిక నిర్వాహకులు తన్నీరు శంకర్ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ తెలుగు నాటక రంగ కడలికెరటం కొడాలి గోపాలరావు అన్నారు. ఆనాడు కమ్యూనిస్టు పార్టీ భావజాలాన్ని ఆవిర్భావాన్ని ప్రజలకు అర్థమయ్యేలా గ్రామాలలో అవగాహన కల్పించిన వారు కొడాలి గోపాలరావు అన్నారు. పార్టీ నిర్మాణానికి నిరంతరం విశేష కృషి చేశారని చెప్పారు. ప్రజానాట్యమండలి సభ్యునిగా స్వీకరించి వాడవాడలా నాటక నాటిక జానపద కళారూపాలను తయారు చేసి ప్రదర్శించేవారని చెప్పారు. తాను రచయితగా బడిపంతులు నాటిక రాసి ఆ గ్రామంలో ప్రదర్శించి ప్రజా ప్రశంసలు అందుకున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజానాట్యమండలి సభ్యునిగా కృషి చేస్తున్న సమయంలో పార్టీపై నిషేధం జరిగిందన్నారు. నిషేధ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులకు అజ్ఞాతవాసం ఆయన గృహం అయిందన్నారు. ఆ సమయంలోనే ఆంధ్ర క్రాంతి థియేటర్స్ సంస్థను స్థాపించి ప్రజల్లో మార్పు తెచ్చిన ఘనత గోపాలరావుదన్నారు. పేదరైతు నాటకం రాసి ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రదర్శన లిచ్చారని అనేక సంస్థలు ఆ నాటకాన్ని గ్రామ గ్రామాన నేర్చుకుని ప్రదర్శనలిచ్చారని చెప్పారు.

అధ్యక్షత వహించిన తన్నీరు శివ శంకర్, సిపిఎం నిర్వాహకులు చందు సూర్యులు మాట్లాడుతూ నిషేధానంతరం కమ్యూనిస్టు పార్టీ తరపున ఆనాడు గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారని చెప్పారు. ఆంధ్రక్రాంతి థియేటర్లో నేతి పరమేశ్వరశర్మ, నారాయణమూర్తి, కె.చిరంజీవి, యంజె మోహనరావు, అంజయ్య, కాకుమాను సుబ్బారావు, కెవిఎల్ వనజ, ఇందిరా నటులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ నాటక నాటికలు ప్రదర్శించారని చెప్పారు. ఆనాటి నాయకులు బొల్లిముంత శివరామకృష్ణ, అమ్మయ్య, లోకం వెంకటేశ్వరరావు, ఎంవి. సుబ్బారావు, గుమ్మడి కుటుంబరావు, కోసూరు పున్నయ్య పార్టీ నాయకులతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారన్నారు. తరువాత మద్రాసు చేరుకొని సినిమా ప్రయత్నాలు చేశారని ఎన్టీ రామారావు జెమున, భానుమతి, హరనాథ్‌లు నటించిన పల్నాటి యుద్ధం సినిమాకు సంభాషణలు రాశారని, శివాజీ గణేషన్ సినిమాని తెలుగులో డబ్బింగ్ చేశారన్నారు. నటీనటులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆలపాటిని గెలిపించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవి అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జోన్ 5 ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర హాజరయ్యారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే మరలా ఎమ్మెల్సీ ఎన్నికలను ఎదురుకోబోతున్నామన్నారు. ప్రతి డివిజన్ ఎన్డీయే కూటమి అధ్యక్షులు దీనిని బాధ్యతగా తీసుకొని, అత్యధికంగా ఓటర్లను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిల్లి మాణిక్యరావు, మద్దిరాల ఇమ్మానుయేల్, కసుకుర్తి హనుమంతరావు, సుఖవాసి శ్రీనివాసరావు, షేక్ లాల్ వజీర్, ముత్తినేని రాజేష్, వేములపల్లి శ్రీరాంప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, మానం పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధం

విశాలాంధ్ర-తాడికొండ : గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. నిడుముక్కల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామసభ జరిగింది. గ్రామస్తుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్నదన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి మధుసూదన్ రావు, టి.ప్రసన్న, ఎండీఓ కె.సమత వాణి, తహశీల్దార్ నాసరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన నిర్మల విద్యార్థి

విశాలాంధ్ర-వినుకొండ: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ లో అండర్ 17 విభాగంలో వినుకొండ నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి బి. హర్ష గోల్డ్ మెడల్ సాధించాడని సిస్టర్ సెలీన్ తెలిపారు. సెప్టెంబర్ 30 న పెనుమాకలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో 100 మీటర్లు మరియు 200 మీటర్లు పరుగు పందెంలో బి హర్ష గోల్డ్ మెడల్ సాధించాడని, ఈ నెలలో శ్రీకాకుళం లో రాష్ట్రస్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థి హర్షను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సిసిలి, ప్రిన్సిపల్ సిస్టర్ రాణి గోవిందు, సిస్టర్ బెనడిక్టా, సిస్టర్ ఎల్సి చాకో, అథెటిక్స్ కోచ్ డి అశోక్ తదితరులు అభినందించారు.

హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకకాని గ్రామంలో మంగళవారం సదాశివనగర్‌లో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లా డుతూ చంద్రబాబు మాటిచ్చినట్లుగానే తొలి నెల నుంచే పింఛన్లు పెంచి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఇచ్చే పెన్షన్ టీడీపీ హయాంలోనే పెంచింది ఎక్కువని అన్నారు. పేదలను ఆదుకోవడమే చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల జీవితాలు మార్చటమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పలివెల మురళీకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జున రావు, నాయకులు క్రోసూరి పూర్ణచంద్రరావు, పాగోలు శివనాగగోపి, పాగోలు రాము తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 38వ రోజు 'ప్రజాదర్బార్'కు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజలు ఉదయం నుంచే బారులు తీరారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారంపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్థుల నుంచి రూ.3 కోట్ల వరకు అప్పుగా తీసుకుని పరారైన గోరిజాల శ్రీనివాసరావును అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని పెదవడ్లపూడికి చెందిన మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామంలో అనేక మంది వద్ద అప్పులు చేసిన శ్రీనివాస రావు.. వాటిని చెల్లించ కుండా తప్పించుకునేందుకు పెదవడ్లపూడిని వదిలి కుటుంబంతో సహా గుంటూరుకు మకాం మార్చారని, ఇప్పుడు బెంగుళూరు పరారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన విధంగా న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన అక్కల శివశంకరరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: షమ సుల్తాన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం పాత గుంటూరు క్రిస్టియన్ పేటలో ఉన్న కింగ్‌డమ్ చర్చి నందు హోప్‌విన్ హాస్పిటల్స్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఉమెన్స్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ షమ సుల్తాన వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 150 మంది పేషెంట్లకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను అనా రోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు తప్పకుండా సద్విని యోగం చేసుకోవాలని కోరారు. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో హోప్‌విన్ హాస్పిటల్స్ రూ. 10లకే ఓపీని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పేషెంట్ సద్వినియోగం చేసుకొని హోప్‌విన్ హాస్పిటల్స్‌లో ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో పొందాలని ఆమె సూచించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్‌లు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. కింగ్‌డమ్ చర్చి పాస్టర్ రెవరెండ్ డీఎస్ ఫిన్నీ మాట్లాడుతూ హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తాన కింగ్‌డమ్ చర్చి నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణ ప్రాధాన్యతతో చేపట్టాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వ్యర్థాల నిర్వహణ అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. నాయుడుపేట డంపింగ్ యార్డ్‌లోని లెగసి వ్యర్థాలను 2025 మార్చి 31 నాటికి పూర్తి స్థాయిలో క్లియర్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులు, ఏజన్సీ ప్రతినిధులను ఆదేశించారు. స్థానిక నాయుడుపేటలోని లెగసి వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను మంగళవారం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. యార్డ్‌లో ప్రస్తుతం ఉన్న వ్యర్థాలు, ట్రీట్‌మెంట్ జరుగుతున్న తీరు, యంత్రాల పనితీరును నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌లో వేయడం జరిగేదని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు బహిరంగంగా వ్యర్థాలను ఉంచరాదన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పొన్నూరు రోడ్ డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాలను నాయుడుపేటలోని డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాలను టెండర్ పొందిన తరుణ్ అసోసియేట్స్ వారు నిర్దేశిత ప్రమాణాల మేరకు 2025 మార్చి 31 నాటికి పూర్తి స్థాయిలో ట్రీట్‌మెంట్ చేయాలన్నారు. ట్రీట్‌మెంట్ చేసిన అనంతరం వచ్చే వాటిని సదరు ప్రాంతంలోని లో లెవల్ ప్రాంతాల్లో లెవల్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యటనలో ఈఈ కొండారెడ్డి, డీఈఈ సతీష్, ఏఈ రవికిరణ్, తరుణ్ అసోసియేట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

1.48కోట్ల రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్‌కార్డుదారులకు కందిపప్పు, పంచదార పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని, కిలో కందిపప్పు 67 రూపాయలు, పంచదార అరకిలో 17రూపాయలకే అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ పంపిణీ ద్వారా 1,48,43,671 మంది రేషన్‌కార్డుదారులు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. నిత్యావసర సరుకులు అందుబాటు ధరల్లో ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని చెప్పారు. అదేవిధంగా అనుకోని విపత్తులు సంభవించినప్పుడు సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న ప్రజలకు నిత్యావసరాలు ఇచ్చేలా శాఖను సన్నద్ధం చేసిందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలకు ఎస్టీయూ విరాళం

విశాలాంధ్ర - కారంపూడి : స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎస్టీయు కారంపూడి శాఖ రూ.10 వేల విరాళాన్ని అందించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల ప్రారంభంలో పాల్గొన్న ఎస్టీయు నాయకులు ఆ నగదును క్రీడా పోటీల నిర్వాహకులకు అందించారు. ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి మద్దినేని వెంకటకోటయ్య, కార్యవర్గ సభ్యులు సురేష్, రమణనాయక్, వీరాంజనేయులు, రాధాకృష్ణ మూర్తి, పిడి చినరత్తయ్య, స్వర్ణరాజు, విద్యాకమిటి చైర్మన్ బాలునాయక్, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు మొదిన్‌సా పాల్గొన్నారు.

నీట్ ర్యాంకుల సాధనపై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ: విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం బైపిసి విద్యార్థులకు నీట్ ర్యాంకులు సాధించేందుకు ఎలా అధ్యయనం చేయాలి అనే అంశంపై మోటివేషన్ లెక్చర్ ఇవ్వటం జరిగింది. తెలంగాణలోని ప్రముఖ విద్యా సంస్థలో అకడమిక్ డైరెక్టర్, సీనియర్ ఫ్యాకల్టీ అయిన జొరిగే శ్రీనివాస రావు వరంగల్ నుంచి విచ్చేశారు. ఈ సంవత్సరం విడుదలైన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఈ కళాశాల విద్యార్థులు ఎ. బాబి ఆంటోని, ఎస్ యాస్మిన్‌లను వారి తల్లిదండ్రులను సత్కరించారు. జొరిగే శ్రీని వాసరావును సత్కరించారు. ప్రిన్సిపల్ శ్రీవల్లి పావని, ఫిజిక్స్ సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ కే రామారావు, డి.సుహా సినీ, పోక హనుమంతరావు పాల్గొన్నారు.

వరద బాధితులకు సరకులు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల సంభవించిన హస్నా తుఫాను వల్ల ముంపుకు గురైన విజయవాడలోని కొన్ని ప్రాంతాలలో ఒకటైన రాణిగారితోట, తారకరామ నగర్ వరద బాధితులకు గుంటూరు ముత్యాలరెడ్డి నగర్ 5వ లైన్‌లోని గుంటూరు చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఫర్ ఎటర్నల్ లైఫ్, క్రైస్ట్ ఆర్ఫన్ సెంటర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం 5 కేజీలు బియ్యం, 1 కేజీ పంచదార, 1 కేజీ గోధుమ పిండి, 1 కేజీ బొంబాయి రవ్వ, లీటర్ నూనె పంపిణీ చేసినట్లు క్రైస్ట్ ఆర్ఫన్ సెంటర్ మినిస్ట్రీస్ (సీఓసీఎం)సంస్థ డైరెక్టర్ మెరుగుమోలు స్టీఫెన్ సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ లీగల్ ఆఫీసర్ మన్నం సుధాకర్ బాబు మాట్లాడుతూ స్టీఫెన్ సుందర్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఓసీఎం పూర్వ విద్యార్థులు జోసెఫ్‌రాజు, అంకమ్మరావు, విజయవాడ స్థానిక క్రీస్తు సంఘ సువార్తికులు వేముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పర్యావరణాన్ని పరిరక్షించుకుని, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవడం మనందరి బాధ్యత అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరులోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ క్విజ్‌లో సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. పర్యావరణ క్విజ్‌లో 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ నోడల్ ఆఫీసర్ డి.తిరుపతి రెడ్డి, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మహమ్మద్ నజీనా బేగం, ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిఆర్. జ్యోత్స్న కుమారి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ జె.రామారావు, బోటనీ అధ్యాపకురాలు డి.ఉమ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ అంబేద్కర్ చైర్మన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగం చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదని చైర్ ప్రొఫెసర్ వై.అశోక్ కుమార్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన అంశం ఇంటి నుంచే ప్రారంభం అవ్వాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ మాట్లాడుతూ న్యూఢిల్లీలోని అంబేద్కర్ ఫౌండేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

8వ స్వచ్ఛతహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: నగరం లోని 8 ఆంధ్రా యన్ సి సి నావెల్ యూనిట్ ఆధ్వర్యం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తి తో అమలు చేయబడుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగం గా 8 ఆంధ్ర యన్.సి.సి కెడిట్లు 50 మంది ఈ రోజు స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి పొడి చెత్త , తడి చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి నగరం లో పలు రోడ్లను శుభ్రం చేసారు. స్వచ్ఛత సేవ కార్యక్రమం లో యువత ముందడుగు వేయాలని కెడిట్లు స్వచ్ఛ స్వభావం , స్వచ్ఛ సంస్కారం కలిగి వుండాలని తద్వారా మెరుగైన సమాజం నిర్మించవచ్చునని కమాండింగ్ ఆఫీసర్ 8ఆంధ్ర నెవల్ యూనిట్ కెప్టెన్ ప్రదీప్ తెలిపారు.స్వచ్ఛత సేవ కార్యక్రమం లో భాగం గా నది జల ల పరిశుభ్రత,, ఈ వెస్ట్ ని నుండి సంపదను రీసైకిల్ చేయటం ద్వారా మరల పర్యావరణ హిత వస్తువులను ఉత్పత్తి చేయవచ్చునని ఆయన తెలిపారు మరియు యన్ సి సి కెడిట్లు "తమంత పర్యావరణ పరిరక్షణ లో భాగస్వాములం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తాము,పరిసరాలను శుభ్ర పరచుటలో ప్రజలకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై అవగాహన కల్పించాలి ముందుంటామనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్య క్రమం లో యన్ సి సి 8 ఆంధ్ర నెవాల్ అధికారులు వికేశ్ తివారీ,మరియు సునీల్ రాణా 50 మంది యన్ సి సి కెడిట్లు ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో పాల్గొన్నారు. స్టెల్లా కళాశాల పి.బి సిద్దార్థ,ఆంధ్ర లయోల కళాశాల యన్.సి.సి కెడిట్లు పాల్గొన్నారు

టీవీసీలో శుద్ధమైన తేనె రహస్యాన్ని వెల్లడించిన మారికో సఫోలో హనీ, పంకజ్ త్రిపాఠీ

విశాలాంధ్ర విజయవాడలో లబ్బీపేట : మారికో లిమిటెడ్ సఫోలా హనీ నటుడు పంకజ్ త్రిపాఠితో తన తాజా టీవీసీ ని ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీవీసీ సుందర్‌బన్ అడవి గుండా ఆకర్షణీయమైన ప్రయాణంలోకి వీక్షకులను ఆహ్వానిస్తుందన్నారు. శుద్ధ తేనెను సేకరించడంలో ఎదురయ్యే సవా ళ్లను సవివరంగా, అందంగా ప్రదర్శిస్తుందన్నారు. అయితే, సుందర్‌బన్స్ ఫారెస్ట్ హనీతో తయారు చేసిన సఫోలా హనీ కారణంగా ఈ అద్భుతమైన నిధి మన సమీపంలోని దుకాణాల్లోనే మనకు సులభంగా అందుబాటులోకి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా మారికో లిమిటెడ్ ఇండియా %డ% ఫుడ్స్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ వైభవ్ భంచావత్ మాట్లాడుతూ, "సఫోలా హనీ ఎల్లప్పుడూ స్వచ్ఛత, నాణ్యతకు పర్యాయపదంగా ఉంటుందన్నారు. సుందర్‌బన్స్, ఇతర సహజ వృక్షజాలం నుండి సేకరించిన తేనెతో తయారు చేయబడిన 100 శాతం శుద్ధ తేనెను మా వినియోగ దారులకు అందించడానికి మేం కట్టుబడి ఉన్నామన్నారు. పంకజ్ త్రిపాఠి ఉనికితో మేం మా బ్రాండ్ గురించి ఆహ్లాద కరమైన, ఆకర్షణీయమైన పద్ధతిలో చెప్పగలిగామని, అతని స్వభావంలో అంతర్లీనంగా ఉన్న విశ్వసనీయత, స్వచ్ఛతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. సఫోలా హనీ యాక్టివ్‌తో అనుబంధా నికి నేను సంతోషిస్తున్నానన్నారు. నాకు సంబంధించినంత వరకు, ఈ టీవీసీ స్వచ్ఛమైన తేనెను సేకరించే ప్ర యాణాన్ని అందంగా చాటిచెబుతుందన్నారు. .

అక్టోబర్ 3 నుండి 5 వరకు నున్నలో 68వ స్కూల్ గేమ్స్ ఏపీ అంతర్ జిల్లాల రెజ్లింగ్ టోర్నీ

-పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి వెయ్యి మంది క్రీడాకారులు, అధికారులు రాక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల మూడో తేదీ నుంచి ఐదో తేదీ వరకు 68వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్ఏపీ) అంతర్ జిల్లాల రెజ్లింగ్ (అండర్ 14, 19 బాల బాలికల ఫ్రీ స్టైల్, అండర్ 17, 19 బాలుర గ్రీకో రోమన్) టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ ఎన్‌టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, నున్న జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం వజ్రాల భూపాల్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, సాంకేతిక నిపుణులు ఈ పోటీలకు హాజరవుతారని తెలిపారు. ఈ పోటీలను స్థానిక సాయిబాబా గుడి సమీపంలోని అశోక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాలను శ్రీనివాసరావు, భూపాల్‌రెడ్డి మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ ఎన్‌టీఆర్ జిల్లా, కృష్ణాజిల్లా సంయుక్త పర్యవేక్షణలో నున్న హైస్కూల్ పోటీలను నిర్వహిస్తోందన్నారు. పూర్వపు కృష్ణాజిల్లాలో వరుసగా ఎనిమిదోసారి పోటీలు జరగనుండటం విశేషమని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో ఆటగాళ్ళు, అధికారులందరికీ ఉచిత బోర్డింగ్, లాడ్జింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అధ్యక్షత జరిగే కార్యక్రమంలో గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర టోర్నీని ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వీ విజయరామరాజు, సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బీ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ సృజన, డీఎన్ఈవో యూవీ సుబ్బారావు తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. ఇదిలా ఉండగా, టోర్నీ పూర్తయిన తర్వాత ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్లను ఎస్‌జీఎఫ్ఐ నేషనల్స్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వారు తెలిపారు.

బయోఫ్యూయల్ సర్కిల్‌టి భారతదేశపు బయోఎనర్జీ ల్యాండ్‌స్కేప్‌ను మార్చడానికి 70,000 మంది రైతులను కలుపుతుంది

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బయో ఎనర్జీ సరఫరా చైన్ కోసం ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన బయోఫ్యూయల్ సర్కిల్, స్థిరమైన బయోమాస్ అగ్రిగేషన్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయటానికి గ్రామీణ భారతదేశంలోకి తన పరిధిని విస్తరిస్తోంది. ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్ మరియు ఆంధ్రప్రదేశ్తో సహా కీలకమైన వ్యవసాయ రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న 15 గ్రామీణ గిడ్డంగులను రెట్టింపు చేయడం ద్వారా 35 5 వాటి సంఖ్య ను చేర్చటానికి కంపెనీ యోచిస్తోంది. గ్రామీణ బయోమాస్ వ్యాపారాలను ప్రోత్సహించడానికి కంపెనీ మొబైల్ ప్లాట్‌ఫారమ్, జీపీఎస్ మరియు టెలిమాటిక్స్ ఆధారిత యాప్లను తీసుకువస్తుంది. ఈ విస్తరణ బయోమాస్ సేకరణను క్రమబద్ధీకరించడం మరియు గ్రామీణ వ్యవస్థాపకతను మెరుగుపరచడం చడం లక్ష్యంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.75 కోట్ల పెట్టుబడిని పెట్టనుంది.

'సినిమా ఈజ్ కమింగ్ హోమ్' కాన్సెప్ట్‌ను ప్రారంభించిన సోనీ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): 'సినిమా ఈజ్ కమింగ్ హోమ్' నేపథ్యం పరిచయంతో హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో ఒక ముఖ్యమైన క్షణాన్ని సోనీ ఇండియా ప్రకటించింది. ఈ వినూత్న నేపథ్యం సోనీ యొక్క అత్యాధునిక సాంకేతికతను, మహోన్నతమైన సినిమా అనుభవంతో విలీనం చేయడం ద్వారా వినియోగదారులు ఇంట్లో సినిమాలను ఆస్వాదించే విధానాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. సుప్రసిద్ధ చిత్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రచారంతో, భారతీయులు ఇంట్లో సినిమాలను ఎలా చూస్తారో పునర్నిర్వచించటానికి ఈ భాగస్వామ్యం హామీ ఇస్తుంది. సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సినిమా ఈజ్ కమింగ్ హోమ్‌తో చిత్ర దర్శకుల దృష్టికి అత్యంత ప్రామాణికమైన రీతిలో జీవం పోస్తున్నామని అన్నారు. బ్రావియా ఉత్పత్తులు సినిమా ప్రేమికుల ఆత్మతో ప్రతిధ్వనించే లీనమయ్యే ధ్వనితో మిరుమిట్లు గొలిపే చిత్ర నాణ్యతను మిళితం చేస్తూ, అత్యుత్తమ సినిమా అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయని పేర్కొన్నారు.

సామ్‌సంగ్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్' ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, సామ్‌సంగ్ సెప్టెంబర్ 26 నుండి తన అతిపెద్ద ఫెస్టివ్ సేల్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ను ప్రారంభించింది. గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్స్, ల్యాప్‌టాప్‌లు, ఉపకరణాలు, ధరించగలిగిన వస్తువులు, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలు, స్మార్ట్ మానిటర్లు వంటి వాటిపై అద్భుతమైన డీల్స్, క్యాష్‌బ్యాక్‌ను అందజేస్తోంది. మునుపెన్నడూ లేని ఈ ఆఫర్లు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ షాప్ యాప్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయి. ఈ ఫెస్టివ్ సేల్ ప్రధాన అంశం ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి. దీంట్లో కొనుగోలుదారులు రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు అదనంగా 5 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. ఎంపిక చేసిన స్మార్ట్‌ఫోన్లు, ధరించగలిగేవి, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలపై మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది.

3 నుంచి దసరా ఉత్సవాలు

విజయవాడ-లబ్బీపేట : విజయవాడ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శత చండీ హోమం, రుద్రాభిషేకం అత్యంత వైభవంగా సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల గ్రౌండ్ మొగల్రాజపురం నందు దసరా మహోత్సవాలు జరుపుటకు నిర్ణయించినట్లు కమిటీ చైర్మన్ సి ఎ సుంకర అక్కయ్య నాయుడు తెలిపారు. మంగళవారం సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల అవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా మహోత్సవాల విషయంలో దేశంలోనే విజయవాడ నగరానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ఆ ప్రాముఖ్యతను మరింత పెంపొందించటానికి దేవీ శరన్నవరాత్ర కమిటీ ద్వారా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు . ఈ దసరా మహోత్సవాల్లో భాగంగా శతచండీ హోమం , శాంతి కళ్యాణం ,కుంకుమార్చన , సామూహిక లలితా సహస్రనామ పారాయణం , దశవిధహారతులు నిర్వహిస్తున్నట్లు ఇందులో భక్తులెల్లరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. వైస్ చైర్మన్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ దేవీశరన్నవత్రి ఉత్సవ కమిటీ విజయవాడ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ దసరా మహోత్సవాలు విజయవాడ కు మంచి ఆధ్యాత్మిక శోభను తీసుకువస్తుంది అని సామాన్య భక్తులు సైతం చండీ హోమం , కుంకుమార్చన లాంటి మహోన్నత కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కమిటీ వారు ఏర్పాటుచేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ జనరల్ సెక్రెటరీ వైట్ల కృష్ణ పసన్న, కార్యక్రమ బ్రహ్మ రాళ్ళపల్లి పవన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొల్లి హరిక , కార్యవర్గ సభ్యులు చారుగుండ్ల రమేష్ బాబు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

నగరంలో హైలైఫ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలోని నోవా టెల్ లో హై లైఫ్ ఎగ్జిబిషన్ మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హైలైఫ్ ఎగ్జిబిషన్స్ ఎండి సీఈఓ అబి పి డొమినిక్ మాట్లాడుతూ" అతిపెద్ద ఎగ్జిబిషన్లలో హై లైఫ్ ఒకటి. వెడ్డింగ్ ఫ్యాషన్స్, జ్యువెలరీ, బ్రైడల్ ఫ్యాషన్ అవసరాలతో పాటుగా లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు ప్రదర్శించనున్నామన్నారు. ఫ్యాషన్ డిజైనర్ల నుండి తాజా కలెక్షన్, ఫ్యాషన్ లేబుల్లు కూడా ప్రదర్శించనున్నాము" అని అన్నారు.ఫ్యాషన్ షాపింగ్, ఎక్స్‌క్లూజివ్ వెడ్డింగ్ షాపింగ్, బ్రైడల్ ఫ్యాషన్లు, జ్యువెలరీ, ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఉత్పత్తుల కోసం రెండు రోజుల "హైలైఫ్ ఎగ్జిబిషన్" 1వ 2 అక్టోబర్, 2024 న నోవాటెల్ విజయవాడ వరుణ్ లో నిర్వహించబడుతుందని వివరించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ వాంబేకాలనీ లోని మాతృదేవోభవ వృద్ధాశ్రమం మంగళవారం అన్నదానం నిర్వహించారు. లక్కిరెడ్డి వీరారెడ్డి - నారాయణమ్మ ల జ్ఞాపకార్థం అన్న వితరణకు సహకరించిన దాతలు శీలం భవాని ప్రసాద రెడ్డి దంపతులకు డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటి అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్,ప్రధాన కార్యదర్శి కొండాయగుంట రాము ధన్యవాదాలు తెలియజేశారు. మానవ సేవయే మాధవ సేవ సంకల్పం తో నిరంతరం మాతృదేవోభవ ఆశ్రమ వృద్ధులకు అన్నదాన వితరణకు సహకారం అందించటం అభినందనీయమని దాతలు శీలం భవాని ప్రసాద్ రెడ్డి దంపతులు కొనియాడారు. ఈ అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు ఎం దుర్గ, జ్ఞానేంద్ర,ప్రమీల,సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం నమోదుకు మరో అవకాశం ఏవో

విశాలాంధ్ర-చల్లపల్లి: అకాల వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టం వివరాలు నమోదు చేసుకునేందుకు మళ్లీ అవకాశం కల్పించినట్లు చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయిసింధు తెలిపారు. గ్రామాల్లో పంట నష్టం జరిగి నష్టపరిహారం అందని వారు, స్థానికంగా తమపేర్లు నమోదు చేయలేదని అభ్యంతరాలు వ్యక్తం చేసే రైతులు గ్రామ వ్యవసాయ సంచాలకులకు మరోసారి తమ వివరాలు అందించాలని కోరారు. ఈ నెల మూడవ తేదీ వరకు పంట నష్టం వివరాలు నమోదుకు అవకాశం ఉందన్నారు. చల్లపల్లి మండలం మాజేరులో ప్రత్యేక బృందం పర్యటించి రైతుల అభ్యంతరాలపై పరిశీలన చేసి అర్హులైన రైతుల వివరాలు నమోదు చేస్తుందన్నారు. అలాగే ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీల నమోదుకు ఈనెల నాల్గవ తేదీ ఆఖరుతేదీ అని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

చల్లపల్లి మండలంలో 98.96 శాతం ఫించన్ల పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలంలో సామాజిక భద్రతా ఫించన్లు మంగళవారం విజయవంతంగా పంపిణీ చేశారు. చల్లపల్లిలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు ఉద్యోగులతో కలిసి ఫించన్ల పంపిణీలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, కూటమి నేతలు ఫించన్ల పంపిణీలో పాల్గొన్నారు. చల్లపల్లి మండలంలో మొత్తం 8452 ఫించన్లకు గాను 8302 ఫించన్లు పంపిణీ చేసి 98.96 శాతం లక్ష్యాన్ని సాధించారు.